# భక్తుల మన్ననలు పొందే విధంగా బ్రహ్మోత్సవాలు



2లో...

- మార్చి 1నుండి భక్తులకు టిక్కెట్లు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచాలి
- మార్చి 25వ తేదీ లోపు ఏర్పాట్లు పూర్తి చేయాలి
- పారిశుద్ధ్యం విషయంలో అలసత్వం వహించవద్దు
- గోదావరి వద్ద గజ ఈతగాళ్లను, నాటు పడవలను సిద్ధంగా ఉంచాలి
- నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలి
- దేవస్థానం వద్ద అగ్నిమాపక శకటాలను, 108లను అందుబాటులో ఉంచాలి
- జిల్లా కలెక్టర్ అనుదీప్


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

బుధవారం 22, ఫిబ్రవరి 2023 16 పేజీలు




# రేషన్ కార్డుల.. జాడేదీ..?

- ఏడేళ్లుగా ఎదురుచూపులు
- అర్హులైన రేషన్ కార్డు లబ్ధిదారుల నిరీక్షణ
- సంక్షేమ పథకాలు అందక ఇబ్బందులు



**ఖమ్మం, ప్రభాతవార్త :** కొత్త రేషన్ కార్డు కోసం చాలా ఏండ్ల నుంచి జిల్లా వ్యాప్తంగా ఎన్నో కుటుంబాలు ఎదురుచూస్తున్నాయి. ఈ నిరీక్షణ ఎప్పటి వరకు తప్పుతుందోనని అర్హులైన రేషన్ కార్డు లబ్దిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దారిద్ర్య రేఖకు దిగువగా ఉన్న కుటుంబాలకు ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తుంది. రేషన్ కార్డు ఆధారంగానే నివాసం, కుల, ఆదాయం ధృవీకరణ పత్రాలు, గృహ నిర్మాణం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వేర్వేరుగా ఆరోగ్యశ్రీ పీఎంజేపి పథకాలతో వైద్య సౌకర్యాలు ప్రభుత్వాలు అందిస్తున్నాయి. ఈ పథకాల ప్రయోజనాలు అందాలంటే పేదలకు రేషన్ కార్డు ఉండాలి. కాగా రేషన్ కార్డు లేకపోవడంతో సంక్షేమ పథకాలు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఇతర ప్రాంతాలకు వలస వెళ్లినప్పుడు. చిరునామాలు మారినప్పుడు నియమ నిబంధనల మేరకు వాటిని మార్చుకునే అవకాశం ఉంది. అప్పుడే వారికి అక్కడ నివాసం ఉన్నట్టు స్థానికత లభిస్తుంది. దాని ఆధారంగానే వారికి అన్ని పథకాలు దక్కుతాయి. అవి లేకపోతే అధికారులు వారి దరఖాస్తులను తిరస్కరిస్తున్నారు. అయితే ప్రభుత్వం 2016 నుంచి కొత్త



2 లో..




# మన ఖమ్మం.. ఉద్యాన వనం

**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :** సరిగ్గా మూడేళ్ళ క్రితం వరకు అది ఓ మురికికూపం.. నిత్యం దుర్వాసనతో... పక్క నుంచి వెళ్ళాలంటేనే ముక్కు మూసుకుని నడవాల్సిన దుస్థితి. ఆ పరిస్థితి నుంచి నేడు కాస్త సమయం దొరికితే చాలు అక్కడికే వెళ్ళి ఎంజాయ్ చేద్దామన్న స్థితికి చేరింది.అదే గోళ్లపాడు ఛానల్. రోజురోజుకూ పెరుగుతున్న జనాభాతో పట్టణం నుంచి నగరంగా రూపుదాల్చిన ఖమ్మంలో నిత్య నరకంగా ఉన్న గోళ్ళపాడు ఛానెల్‌ను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలన్న తలంపు.. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ చొరవ వల్ల ఇది సాధ్యమైంది.

16లో...






16లో...

# బాధితులతో మర్యాదగా వ్యవహరించాలి

- సంఘ విద్రోహ శక్తుల పట్ల కఠినంగా ఉండాలి
- రౌడీ షీటర్ల కదలికలపై నిఘా పెట్టాలి
- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్.జి



16లో...

# మంచి నీటి సమస్య రాకుండా చర్యలు

-మణుగూరు మున్సిపాలిటీ ఇంటేక్‌వెల్‌ను పరిశీలించిన ప్రభుత్వ విప్ రేగా

# రేషన్‌కార్డుల జాడేదీ?

(మొదటి పేజీ తరువాయి..)

రేషన్ కార్డులను జారీ చేయడం లేదు. అయితే కొందరికి హుజురాబాద్ ఎలక్షన్ అప్పుడు ఆమోదం పొందాయి.

కొత్త రేషన్ కార్డులను జారీ చేయడం లేదు. కొత్త దంపతులకు పుట్టిన పిల్లల పేర్లను వారి కుటుంబ సభ్యునిగా రేషన్ కార్డులో చేర్చాల్సి ఉంది. అందుకు సంబంధించిన మీసేవా/ఈ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకున్న ప్రభుత్వం వాటిని ఆమోదించడం లేదు. దాని ఫలితంగా వారు సంవత్సరాల తరబడి ఇతర ప్రయోజనాలు మరియు చౌక బియ్యం కోల్పోతున్నారు. పిల్లల వివిధ ధృవీకరణ పత్రాల కోసం ప్రభుత్వ కార్యాలయం చుట్టూ నానా అవస్థలు పడుతున్నారు. ప్రధానంగా ప్రమాదాలు జరిగినప్పుడుఅనారోగ్యానికి గురైనప్పుడు ప్రభుత్వం అందించే ఆరోగ్యశ్రీ కార్డు ప్రయోజనాలు లభించక వైద్యం కోసం నిరుపేదలు లక్షల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుందని దారిద్ర్య రేఖకు దిగువనున్న బాధితులు వాపోతున్నారు.



# భక్తుల మన్ననలు పొందే విధంగా బ్రహ్మోత్సవాలు

ప్రభాతవార్త ప్రతినిధి భద్రాద్రి కొత్తగూడెం

భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో శ్రీరామనవమి, పుష్కర సామ్రాజ్య పట్టాభిషేకం మహోత్సవాలు నిర్వహణపై అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి భక్తుడు స్వామి వారి కళ్యాణ వేడుకలు వీక్షించేలా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ అధికారులను ఆదేశించారు. గత సంవత్సరం భక్తుల మన్ననలు పొందే విధంగా ఘనంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించుకున్నామని, ఈ సంవత్సరం అదే స్ఫూర్తితో దిగ్విజయంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేద్దామని చెప్పారు. మార్చి 30వ తేదీ శ్రీరామనవమి, 31వ తేదీన పుష్కర పట్టాభిషేకం మహోత్సవాలు జరుగుతున్నట్లు చెప్పారు. స్వామివారు వేడుకలు నిర్వహించనున్న మిథిలా స్టేడియంలో సెక్టారు ప్రణాళిక తయారు చేయాలని దేవస్థానం అధికారులకు ఆదేశించారు. స్టేడియాన్ని సెక్టార్లుగా విభజించాలని, ప్రతి సెక్టారు పర్యవేక్షణకు జిల్లా అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించనున్నట్లు చెప్పారు. వేడుకలు నిర్వహణకు కార్యాచర తయారు చేయడంతో పాటు పర్యవేక్షణ అత్యంత ముఖ్యమని చెప్పారు. కార్యాచరణ అమలు పర్యవేక్షణ ద్వారా వేడుకలు నిర్వహణకు సిద్ధం కావాలని చెప్పారు. కేటాయించిన విధులు ప్రకారం అధికారులు కసరత్తు ప్రారంభించాలని చెప్పారు. ముందు నుండే సన్నద్ధం కావడం వల్ల ఎలాంటి లోటుపాట్లుకు తావు లేకుండా వేడుకలు ఘనంగా నిర్వహజంచగలమని చెప్పారు. మార్చి 25వ తేదీ వరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయన స్పష్టం చేశారు. మార్చి 1వ తేదీ నుండి భక్తులు టిక్కెట్లు కొనుగోలు చేసేందుకు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచాలని చెప్పారు. భక్తులు టిక్కెట్లు కొనుగోలు చేసేందుకు కొత్తగూడెం, భద్రాచలం ఆర్డీఓ కార్యాలయంలో విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. పోస్టల్, మీ సేవా, కార్గో సర్వీసులు ద్వారా భక్తులకు స్వామివారి తలంబ్రాలు, ప్రసాదాలు చేరవేయు విధంగా చర్యలు చేపట్టాలని చెప్పారు. తలంబ్రాలు, ప్రసాదాలు పంపిణీ కేంద్రాలు వద్ద రద్దీ నియంత్రణకు బారికేడింగ్ ఏర్పాటు చేయాలని చెప్పారు. భక్తులకు సమాచారం అందించేందుకు సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిపిఆర్ఓకు సూచించారు. విధులు నిర్వహించే సిబ్బందికి గుర్తింపు కార్డులు జారీ చేయాలని చెప్పారు. సెక్టార్లలో ఎల్ఈడీ టివిలు ఏర్పాటు చేయాలని చెప్పారు. భక్తులు ఒక సెక్టారు నుండి మరొక సెక్టారుకు వెళ్లకుండా బారికేడింగ్ ఏర్పాటు చేయాలని చెప్పారు. మిథిలా స్టేడియంలో చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. భక్తులు పెద్దఎత్తున వచ్చే అవకాశం ఉన్నందున అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని, బస్సుల్లో భక్తులకు ఉచితంగా తలంబ్రాలు పంపిణీ చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణకు ప్రత్యేక పారిశుద్య సిబ్బందిని ఏర్పాటు చేయాలని డిపిఓకు సూచించారు. వ్యర్థాలను ఎప్పటికపుడు తొలగించేందుకు జోన్లుగా విభజించి పర్యవేక్షణకు ప్రతి జోన్‌కు ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని చెప్పారు. అదనపు మరుగుదొడ్ల ఏర్పాటు చేయాలని చెప్పారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో మంచిఈటి సౌకర్యం కల్పించాలని చెప్పారు. భక్తులు ఎండ నుండి ఉపశమనం పొందేందుకు మజ్జిగ, మంచినీటిని సరఫరా చేయాలని చెప్పారు. స్వామి వారి ప్రసాదాలు, హోటల్లలోని ఆహార పదార్థాల నాణ్యతలను తనిఖీ చేయాలి ఆహార తనిఖీ అధికారులను ఆదేశించారు. తినుబండారలను అధిక ధరలకు విక్రయించకుండా హోటల్ యాజమానులతో సమావేశం నిర్వహించి ధరలు నిర్ణయించాలని భద్రాచలం, ఆర్డీఓకు సూచించారు. వాహనాలు పార్కింగ్‌కు పార్కింగ్ స్థలాలను ఏర్పాటు ఏయడంతో పాటు భక్తులు గుర్తించడానికి అనువుగా సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రధాన రహదారుల వెంబడి ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని డిఆర్‌డిఓకు సూచించారు. భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా బారికేడింగ్ ఏర్పాటుతో పాటు గజ ఈతగాళ్లను, నాటు పడవలను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. పుణ్య కార్యక్రమాన్ని భక్తులు ప్రమాదాలకు గురికావొద్దని చెప్పారు. గోదావరి లోతును తెలియచేయు ప్రమాద హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు పటిష్ట పర్యవేక్షణ ఉండాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. 24 గంటలు పనిచేయు విధంగా అత్యవసర వైద్య కేంద్రాలను ఏర్పాటు చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. భద్రాచలం ప్రధాన ఆసుపత్రుల్లో అత్యవసర వైద్యసేవలు నిర్వహణకు బెడ్లు, రక్త నిల్వలు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. ఎండబారిన పండకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లుతో పాటు అత్యవసర మందులను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. అత్యవసర వైద్య సేవలు నిర్వహణకు తరలించేందుకు వీలుగా 108 వాహనాలను అందుబాటులో ఉంచాలని అన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలని, ప్రత్యామ్నాయంగా జనరేట్లును సిద్ధంగా ఉంచాలని విద్యుత్ అధికారులకు సూచించారు. విద్యుత్ ఏర్పాట్లను పరిశీలించి ధృవీకరణ నివేదిక అందజేయాలని తెలిపారు. ట్రాఫిక్ రద్దీ నియంత్రణ చర్యల్లో భాగంగా నియంత్రణ చర్యలు చేపట్టాలని, ఏదేనీ కారణాల వల్ల ఆగిపోయిన వాహానాలను తరలించేందుకు క్రెయిన్‌లు సిద్ధంగా ఉంచాలని రవాణా అధికారులకు సూచించారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా అగ్నిమాపక వాహనాలతో పాటు అగ్నిమాపక నియంత్రికలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఈ మహోత్సవాల రోజుల్లో మద్యం, మాంసం విక్రయాలను నిలుపుదల చేయాలని, నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టడంతో పాటు నిరంతర తనిఖీలు చేపట్టేందుకు ప్రత్యేకంగా టీములు ఏర్పాటు చేయాలని ఎక్సైజ్ అధికారులకు సూచించారు. హెలిప్యాడ్‌లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రధాన రహదారులకు మరమ్మత్తులు నిర్వహించాలని, ఆర్ అండ్ బీ, జాతీయ రహదారుల అధికారులకు సూచించారు. లాడ్జీలలో అదిక ధరలు వసూలు చేయకుండా ధరల పట్టిక ఏర్పాటుతో పాటు ఎప్పటికప్పడు రూముల ఖాళీల వివరాలను ప్రదర్శింప చేయు విధంగా చర్యలు తీసుకోవాలని భద్రాచలం ఆర్డీవోకు సూచించారు. అదిక రేట్లు తీసుకుంటే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. పరిశ్రమల ఆధీనంలో విశ్రాంతి భవనాలను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని ఆర్డీవోలను ఆదేశించారు. తదుపరి నిర్వహించే సమావేశానికి కేటాయించిన విధంగా అధికారులు కార్యాచరణ నివేదికలతో హాజరు కావాలని ఆయన పేర్కొన్నారు. పర్ణశాలలో కూడా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. శ్రీరామనవమి, పుష్కర పట్టాభిషేక మహోత్సవాలు వీక్షించేందుకు పర్ణశాల వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఏర్పాట్లు చేయాలని అన్నారు. మంగళవారం ఐడీవోసీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. భద్రాచలంలో చేసిన విధంగానే పర్ణశాలలో ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు రావద్దని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి రమాదేవీ, డీపీవో రమాకాంత్, డీఆర్‌డీవో మధుసూదన్‌రాజు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ శిరీష, ఆసుపత్రుల సమన్వయాధికారి డాక్టర్ రవిబాబు, ఆర్డీవో వేణు, ఆహార తనిఖీ అధికారి వేణుగోపాల్, ర..భ.. ఈఈ భీమ్లా, డీఆర్‌వో అశోక్‌చక్రవర్తి, అగ్నిమాపక అధికారి శ్రీనివాస్, జాతీయ రహదారుల డీఈ శైలజ, కొత్తగూడెం,భద్రాచలం ఆర్డీవోలు స్వర్ణలత, రత్నకళ్యాణి, దేవస్థానం డీఈ రవీందర్, ప్రధాన అర్చకులు పొడిచేటి సీతారామానుజాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామి పనులను సద్వినియోగం చేసుకోవాలి

ఫీల్డ్ అసిస్టెంట్ రాములు



**నడికూడ,ప్రభాతవార్త:**
నడికూడ మండల కేంద్రంలో ఉపాధి హామీ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.గ్రామంలోని పెద్ద చెరువులో పూడిక తీత పనులు జరుగుతున్నట్టు గ్రామ ఫీల్ట్ అసిస్టెంట్ నీరటి రాములు తెలిపారు.అలాగే ఉపాధి కూలీలు ప్రతీ ఒక్కరు వారి ఆధార్ లింక్‌తో బ్యాంక్ అకౌంట్ కలిగి ఉ ండాలని వారి జాబ్ కార్డుకు అనుసందానం చేయడం ద్వారా నేరుగా వారి ఖాతాలో వేతన డబ్బులు కేంద్ర ప్రభుత్వం నుండి జమ కావడం జరుగుతుందని తెలిపారు.అకౌంట్ లేని వారు వెంటనే ఆదార్ లింక్‌తో అకౌంట్ తీసుకొని వివరాలను ఇవ్వాలని ఉపాధి కూలీలను కోరారు.ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేతన డబ్బులు తమ ఖాతాలకు జమకావడం జరుగుతుందన్నారు.నిరుపేదల కోసం ప్రభుత్వం కల్పించిన ఉపాధి హామి పనులను గ్రామంలోని జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్ రాములు తెలిపారు.

## ఎక్కడున్నా పేదలు గుండెల్లో ఉంటారు

నాగుర్ల వెంకన్న



**నడికూడ,ప్రభాతవార్త:**
ఎక్కడున్నా పేదలు గుండెల్లో ఉంటారని రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు అన్నారు.తను అందుబాటులో లేకున్నా భాదిత కుటుంబానికి అర్దిక సాయాన్ని పంపించారు.నడికూడ మండల కేంద్రంలో ఇటీవల గుండెపోటుతో మరణించిన గోనెల బాబు కుటుంబ సభ్యులకు నాగుర్ల వెంకన్న ఆదేశాల మేరకు నడికూడ నాగుర్ల యేవసేనా నాయకులు వరికెల కిషన్ రావు,లోకటి నగేష్ ఆద్వర్యంలో మృతుని కుటు ంబ సభ్యులు గోనెల రామ్మోహన్‌కు ఆర్దిక సాయాన్ని అందివ్వడం జరిగింది.పేద కుటుంబమని తెలిసిన వెంటనే స్పందింది ఆర్దిక సాయాన్ని పంపించిన నాగుర్ల వెంకన్నకు మృతుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నడికూడ ముదిరాజ్ సొసైటి చైర్మన్ తాళ్ళ శ్యామ్‌రాజ్,వైస్ చైర్మన్ గోనెల రమేష్,డైరెక్టర్లు తాళ్ళ స్వామి రాజు,తాళ్ళ రవి,తాళ్ళ మీనయ్య,తాళ్ళ రమేష్‌లు మరియు పొచనపల్లి విజయ్ కుమార్,శ్రీదర్,గోనెల రమేష్,మోకిడి రాజు పాల్గొన్నారు.

## ఆదర్శ పురుషుల సంఘం గ్రామ అధ్యక్షులుగా శ్యామ్ కుమార్

**ఎల్కతుర్తి ప్రభాతవార్త ఫిభ్రవరి 21:**
మండలంలోని గోపాల్‌పూర్ గ్రామంలో పురుషుల పొదుపు సంఘం ఎన్నికలు నిర్వహించగా గోపాల్ పూర్ గ్రామానికి చెందిన శ్యాం కుమార్‌ను ఏకగ్రీవంగా నియమించినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. ఈ సంధర్భంగా శ్యాం మాట్లాడుతూ పురుషుల పోదుపు సంఘానికి అధ్యక్షునిగా ఎన్నికైన సంధర్బంగా సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సంఘాన్ని మరింత ముందుకు తీసుకు వెళ్తానని అందరి సహాయ సహాకారాలతో అభివృద్ధిలో నడిపిస్థానని తెలిపారు.

## అంగన్వాడి కేంద్రాలను పరిశీలించిన డిడబ్ల్యూవో అధికారులు

**ఎల్కతుర్తి ప్రభాతవార్త ఫిభ్రవరి 21:**
మండల కేంద్రంలోని చింతలపల్లి దామెర గ్రామాల్లో అంగన్వాడి సెంటర్లను జిల్లా డిడబ్ల్యూఓ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సంధర్భంగా డిడబ్ల్యూఓ అధికారి సభిత మాట్లాడుతూ చింతలపల్లి గ్రామ అంగన్వాడి సెంటర్‌ను స్థానిక ఎస్‌బిఐ అదికారులు అడల్ట్ తీసుకున్న సెంటర్లను పరిశీలించి నట్లు వారు తెలిపారు. సెంటర్‌కు వేసిన కలర్ టివి, ఐరన్ రాక్స్, పిల్లల ఆట వస్తువులు చైర్స్, మొదలగు వాటిని అంగన్వాడి సెంటర్లకి ఉచితంగా ఇచ్చినట్లు ఎస్‌బిఐ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడబ్ల్యూ అధికారితోపాటు సిడిపివో స్వరూప, సూపర్ వైజర్ పద్మ, సుజాత, శిరీష్, సశీల, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను మోడల్‌గా నిర్మించిన 'శివ' ను సన్మానించిన ఎమ్మెల్యే



**సత్తుపల్లి, ఫిబ్రవరి 21,(ప్రభాతవార్త):** రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను అన్ని మౌలిక సదుపాయాలతో మన ఊరు - మన బడి పథకం కింద ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ పథకం కింద సత్తుపల్లి మండలం, మారుమూల గ్రామమైన రేగళ్లపాడులో అత్యంత అ ద్భుతంగా మోడల్‌గా నిర్మించిన బి. శివను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మంగళవారం ఘనంగా సన్మానించారు.మన ఊరు మన బడి కార్యక్రమం కింద మండలంలో ఈ పథకం కింద మంజూరైనటువంటి పాఠశాలలో ఇప్పటి వరకు

పాకలగూడెం, బుగ్గపాడు, గ్రామాలలో నిర్మాణాలు పూర్తి చేసుకొని ప్రారంభోత్సవాలు

నిర్వహిచడం జరిగింది. మంగళవారం మండంలోని రేగళ్లపాడు గ్రామంలో రూ. 16 లక్షలతో మన ఊరు - మన బడి కార్యక్రమం కింద పాఠశాలలకు కావాల్సినటువంటి మరమ్మతులు, చుట్టూ ప్రహరీ, వాచ్ బేషన్‌లు మరియు టాయిలెట్స్ రూమ్స్, పాఠశాలకు పేయింట్‌లు, విద్యుత్ సౌకర్యం, డోర్లు, కిటికీలు తదితర మౌలిక వసతులను కల్పించి ఈ పాఠశాలలో ఇప్పటి వరకు ఈ పథకం కింద నిర్మాణాలు చేస్తున్నవాటిలో ఇవి మోడల్‌లో 3వ పాఠశాలగా ప్రారంభోత్సవం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ పాఠశాలను అత్యంత తక్కువ సమయంలో సుందరంగా తీర్చిదిద్దినటువంటి శివను ఈ సందర్భంగా ఎమ్మెల్యే సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొడ్డా హైమావతి శంకర్‌రావు, ఆర్ అండ్ బి ఇఇ హేమలత, ఎంఈఓ రాములు, ఆత్మ చైర్మన్ ఎస్. హరికృష్ణారెడ్డి, కాకర్లపల్లి సొసైటీ అధ్యక్షులు తుమ్మూరు శ్రీరామ్ ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయరాజు, ఉపాధ్యాయులు మధు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రానున్నది కాంగ్రేస్ ప్రభుత్వమే



**వైరా, ఫిబ్రవరి21,(ప్రభాతవార్త):** వైరాలో వచ్చే సాధారణ ఎన్నికల్లో అటు దేశంలో ఇటు రాష్ట్రంలో కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని వైరా నియోజకవర్గ కాంగ్రేస్ నాయకులు ధారావత్ రామ్మూర్తి నాయక్, టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు ఆశాభావం వ్యక్తం చేశారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని సోమవరం గ్రామంలో హాత్ సే హాత్ జోదయాత్రలో భాగంగా కార్యకర్తల సమావేశంలో వారు ప్రసంగించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వైరా నియోజకవర్గంలో కాంగ్రేస్ పార్టీ కార్యకర్తలు అకుంఠిత దీక్షతో పనిచేసి కాంగ్రేస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అటు దేశంలో ఇటు రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాటుపడుతుందని, రానున్న ఎన్నికల్లో ఓటు ద్వారా వీటికి బుద్ధి చెప్పి కాంగ్రేస్ పార్టీ ప్రభుత్వాన్ని ఈ రాష్ట్రంలో, దేశంలో అధికారులు తీసుకురావాలని పిలుపునిచ్చారు. అనంతరం సోమవరం గ్రామంలో హాత్ సే హాత్ జోడో యాత్ర కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమ వాల్‌పోస్టర్‌ను అన్ని ఇళ్ళకు అతికించడం జరిగింది. అనంతరం సోమవరం గ్రామంలో హాత్ సే హాత్ జోడోయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమ వాల్‌పోస్టర్‌ను అన్ని ఇళ్ళకు అతికించడం జరిగింది. అనంతరం సోమవరం గ్రామంలో ఇటీవల మరణించిన పలు కుటుంబాలను, అనారోగ్యంతో బాధపడుతున్న పలు కుటుంబాలను పరామర్శించి వారికి ఆర్ధిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ నాయకులు కట్ల సంతోష్, నండ్రు గోపి, ఇండ్ల నాగరాజు, కొలకాని లక్ష్మయ్య, ఇండ్ల పుల్లయ్య, గంధం పుల్లయ్య, కొలకాని రాములు, ఇండ్ల వెంకటి, కోట రాజేష్, కోట బాబు, తాటికొండ పుల్లయ్య, కోటా సాయికుమార్, రాజేష్‌నాయక్, ఆకుల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించిన కౌన్సిలర్ సునీత

### 499 మందికి కంటి పరీక్షలు

**వైరా, ఫిబ్రవరి21,(ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రెండో విడత కంటి వెలుగును 5వ వార్డు ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత సూచించారు. సాయిబాబా మందిరం దగ్గర ఏర్పాటు చేసిన ఉచిత కంటి వెలుగు శిబిరాన్ని మంగళవారం ఆమె పరిశీలించారు. ప్రజలందరూ తప్పనిసరిగా కంటి పరీక్షలు చేయించుకోవాలని శిబిరాన్ని విజయవంతం చేయాలని ఆమె తెలిపారు. వృద్ధులకు దృష్టిలోపం ఉన్న వారికి రాష్ట్ర



ప్రభుత్వం చెప్పిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ ఉపయోగించుకొని పరీక్షలు చేయించుకొని కంటి అద్దాలు తీసుకోవాలని ఆమె తెలిపారు. అనంతరం వార్డులో ప్రజల హాజరు ఇప్పటివరకు ఎంతమందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారని, డేటా ఎంట్రీ కంటి అద్దాలు పంపిణీ తదితర అంశాలను వివరాలను కంటి వైద్య నిపుణులు ఆప్తాలిక్ పెద్దప్రోలు మాధురిని ఆమె అడిగి తెలుసుకున్నారు. 16వ తారీఖు గురువారం నుంచి 21వం తారీఖు మంగళవారం వరకు 499 మంది ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించామని, 153 మందికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశామని, 129 మందికి కళ్ళజోళ్ళు ఆర్డర్ ఇచ్చామని మాధురి తెలిపారు. ఈ కంటి వైద్యశిబిరంను మార్చి1వ తారీఖు వరకు నిర్వహిస్తామని ఆమె తెలిఆపరు. అందరూ ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్‌లు, డేటా ఎంట్రీ డిఈవో వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## స్నానాల లక్ష్మీపురం జాతర ఆదాయం రూ.9,46,359

**వైరా, ఫిబ్రవరి21,(ప్రభాతవార్త):** వైరా మండలం స్నానాల లక్ష్మీపురం శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయం శివరాత్రి తిరునాళ్ళ మూడు రోజుల హుండీ ఆదాయం రూ.946359లు వచ్చిందని ఆలయ కమిటీ ఓ ప్రకటనలో తెలిపారు. దర్శనం, అభిషేకం టిక్కెట్లపై మొత్తం ఆదాయం రూ.314606లు, షాపుల ద్వారా వచ్చిన ఆదాయం, ఇతర ఆదాయం రూ.167916లు, లడ్డు ప్రసాదం పాటపై వచ్చిన ఆదాయం రూ.114500లు, కొబ్బరి చిప్పల పాటపై వచ్చిన ఆదాయం రూ.27వేలు, హుండీలపై వచ్చిన ఆదాయం రూ.313529లు, కళ్యాణ కట్నముల ద్వారా ఆదాయం రూ.5460లు, కళ్యాణ పీఠలపై కూర్చొన్న ధాతల ద్వారా ఆదాయం రూ.3348లు వచ్చిందని, మొత్తం రూ.946359లు ఆదాయం లభించిందని ఆలయ కమిటీ వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చింతనిప్పు రాంబాబు, నిర్వహణ అధికారి సూర్యదేవర శ్రీనివాస్, ధర్మకర్తలు చుండూరు రవి, తూము కోటేశ్వరరావు, కొరివి చంద్రావు, కొండపాని వెంకటేశ్వరరావు, బొమ్మిడాల సావిత్రి, మల్లు వెంగళరావు, కంచల చంద్రశేఖర్‌శర్మ, అఫీషియో మెంబర్ తదితరులు పాల్గొన్నారు.

### గోవింద్రాలలో కంటి వెలుగు శిబిరం

కామేపల్లి, ః గోవింద్రాల గ్రామంలో కంటి వెలుగు శిబిరంను సర్పంచ్ బానోత్ రవి, డా॥ నెల్లూరి చందన, ఎంపీటీసీ సునీత, ఉప సర్పంచ్ బోడెపూడి వీరప్రతాప్, పంచాయితీ కార్యదర్శి విజయలు మంగళవారం ప్రారంభించారు. శిబిరంలో పాల్గొన్న వారికి నేత్ర వైద్య సహాయక నిపుణులు రాజశేఖర్, వైద్య సిబ్బంది పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులను, కంటి అద్దాలను పంపిణీ చేశారు.

## నేరాలు-దారుణాలు

### విద్యతో పాటు క్రీడారంగంలో రాణించాలి



**కామేపల్లి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** విద్యారుర్థులు ఆటలలో మంచి నైపుణ్యంతో రాణించి ఎదగాలని కామేపల్లి మండలం గరిడేపల్లి గ్రామ సర్పంచ్ ధరావత్ రాంజీనాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుడిపూడి శ్రీనివాసరావు మంగళవారం కోరారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఇటీవల పాఠశాలకు, విద్యార్థులకు అవసరమయ్యే క్రీడా సామాగ్రి కొనుగోలు నిమిత్తం అందించిన నిధుల నుండి విద్యార్థులకు అవసరమయ్యే వివిధ రకాల ఆట వస్తువులను కొనుగోలు చేసి వాటిని విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యార్థులు శారీరకంగా, మానసికంగా ఎదగడానికి క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సెక్రటరీ మాలోతు రాజ్‌కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు జే దేవాసింగ్, బి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### సీనియర్ జర్నలిస్టు బిక్షమయ్యకు పితృవియోగం

**కామేపల్లి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** పండితాపురం గ్రామానికి చెందిన



సీనియర్ జర్నలిస్టు రాయల బిక్షమయ్యకు మంగళవారం పితృవియోగం జరిగింది. బిక్షమయ్య తండ్రి సీపీఐ సీనియర్ నాయకులు రాయల నర్సయ్య (89) అకాల మృతి చెందారు. నర్సయ్య మృతి పట్ల గ్రామస్తులు, రాజకీయ పక్షాల శ్రేణులు, ప్రజాప్రతినిధులు, సీపీఐ శ్రేణ/లు, జర్నలిస్టులు, అధికారులు, ఉద్యోగులు తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. నర్సయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. నర్సయ్య మృతి తీరని లోటని వారి సేవలు మరువలేనవని కొనియాడారు. నర్సయ్య మృతదేహంపై పుష్పగుచ్చాలు ఉంచి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, గ్రామ పెద్దలు బానోత్ నర్సింహానాయక్, శీలం పుల్లయ్య, మేకపోతుల మహేష్, పాటిబండ్ల ప్రసాద్, సీనియర్ జర్నలిస్టులు చిలుముల రమేష్, మేకల మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతాం




**కామేపల్లి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ సమావేశంలో మద్దుపల్లి శక్తి కేంద్ర ఇన్‌చార్జ్, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు జాలె శ్రీనుయాదవ్ ప్రసంగిస్తూ టీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడుతామని స్పష్టం చేశారు. బీజేపీ భరోసా యాత్ర ప్రాధాన్యతను వివరించారు. కామేపల్లి మండలం మద్దులపల్లి, లాల్యతండా, జగన్నాథతండా తదితర గ్రామాల్లో కార్నర్ సమావేశాలు నిరహించారు. అన్ని రంగాల్లో విప్లవమైన నప్రజల సమస్యల బాగోగులు పట్టించుకోని కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దెదించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న బీజేపీతో కలిసి రండని పిలుపునిచ్చారు. మద్దులపల్లి స్ట్రీట్ కార్నర్ సమావేశంలో ముఖ్య అతిథి బాలగాని గోపికృష్ణ, జగన్నాథతండాలో నాయకులు రామచంద్రనాయక్, మండల అధ్యక్షులు జర్పల రామారావు, జిల్లా సీనియర్ నాయకులు రామచంద్ర, రాష్ట్ర నాయకులు భూక్యా శ్రీనునాయక్, జిల్లా ఓబీసీ మోర్చా నాయకులు వేముల వెంకట్‌నారాయణ, మేడుదిల సురేష్, సత్తి గోపి, నాగేంద్రబాబు, రాజేందర్, లాల్‌సింగ్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.




## సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాపరాజు మృతి

**-మృతదేహానికి నివాళులు అర్పించిన వివిధ రాజకీయ పార్టీ నాయకులు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం గ్రామానికి చెందిన సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు అల్లాడి పాపరాజు (62) అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతిచెందాడు. మృతుడు పాపరాజు కొంతకాలంగా మెదడుకు సంబంధించిన వ్యాధితో బాధపడుతూ అనారోగ్యానికి గురయ్యాడు. అతని ఆరోగ్య పరిస్థితి విషమించడంతో దుమ్ముగూడెంలోని ఆయన ఇంటి వద్ద మృతిచెందాడు. మృతదేహాన్ని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్ఏ రసూల్, ఎం.డీ.అలీంఖాన్ సందర్శించి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. దుమ్ముగూడెం మండలంలో బిఆర్ఎస్ పార్టీ ఎదుగుదలకు ఎనలేని కృషి చేశాడని, పదవులకు ఆశ పడకుండా పార్టీ అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి పాపరాజు అని, ఆయన లేని లోటు పార్టీకి తీరనిలోటని వారన్నారు. అందరికి సుపరిచితుడైన పాపరాజు అకాల మృతిపట్ల వివిధ పార్టీలకు చెందిన నాయకులు దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తోటమళ్ళ సుధాకర్, కణితి రాముడు, ఎం.డీ.రబ్బాని, కొత్తూరి సీతారామారావు, కెల్లా శేఖర్, జానిపాషా, లంక శివ, వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొని మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

## భరత్‌సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలి : సీపీయం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

భగత్‌సింగ్ స్ఫూర్తితో యువత ఉద్యమించాలని దుమ్ముగూడెం మండల సీపీయం పార్టీ కార్యదర్శి కారం పుల్లయ్య పిలుపునిచ్చారు. మండల పరిధిలోని ములకపాడు గ్రామం వద్ద యలమంచి సీతారామయ్య భవన్‌లో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు యలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన రెడ్‌బుల్ డే కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా కారం పుల్లయ్య పాల్గొని మాట్లాడుతూ .. ఫిబ్రవరి 21వ తేదీ నుండి 23వ తేదీ వరకు భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా రెడ్‌బుల్ డే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల్లో విప్లవకారుల్లో అగ్రశ్రేణికి చెందిన వారిలో భగత్‌సింగ్ ఒకరని, భారతదేశంలో మొట్టమొదటి మార్క్సిస్ట్ సిద్ధాంత ఆలోచన పరులలో భగత్‌సింగ్ ఒకరని తెలిపారు. భగత్‌సింగ్ స్ఫూర్తితో యువత ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థలను, ప్రైవేటు పరం చేస్తున్న ఆర్ఎస్ఎస్, బీజేపీ పార్టీలను రాష్ట్రం నుండి కాకుండా దేశం నుండి తరమికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కొర్సా చిలకమ్మ, మర్మం చంద్రయ్య, మహ్మద్‌భేగ్, పాయం రాంబాబు, వర్సా చిన్నారావు, కాక కృష్ణ, మడకం మహేంద్రనాథ్, గట్టుపల్లి వెంకటేశ్వర్లు, ముర్రం వెంకటేష్, ముద్దరాజు తదితరులు పాల్గొన్నారు.




# పేద ప్రజల పక్షపాతి పువ్వాడ ఉదయ్‌కుమార్

**-ప్రజాపోరాటాల ద్వారానే**

**ఆయనకు ఘననివాళి : సీపీఐ**

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :



భారత కమ్యూనిస్టు పార్టీ నాయకుడు ఖమ్మం మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పువ్వాడ ఉదయ్‌కుమార్ 17వ వర్ధంతి సందర్భంగా మంగళవారం సీపీఐ నాయకులు స్థానిక సీపీఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ పట్టణ కార్యదర్శి ఆకోజు సునీల్‌కుమార్ మాట్లాడుతూ .. పేద ప్రజల పక్షపాతిగా ప్రజా ఉద్యమాలే పరమావధిగా భావించి నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం నడిపిన పువ్వాడ ఉదయ్‌కుమార్ కార్యదీక్షత చాలా గొప్పదని అన్నారు. ఖమ్మం నగరంలో కార్మికులు ప్రజల పక్షాన పోరాడి నిలువ నీడ లేకుండా ఉన్న బలహీన వర్గాల ప్రజలకు భూ పోరాటాల ద్వారా గుడిసెలు వేసి వందలాది మంది పేద వర్గాలకు ఆశ్రయం కల్పించిన వ్యక్తి పువ్వాడ ఉదయ్ కుమార్ అని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమంలో అనేక మంది యువకిశోరాలను పార్టీకి అందించి విప్లవ భావాన్ని కార్యకర్తలకు అందించిన గొప్ప కమ్యూనిస్టు నాయకుడు పువ్వాడ ఉదయ్‌కుమార్ అని అన్నారు. రాబోయే కాలంలో ఉదయ్‌కుమార్ ఆశయ స్ఫూర్తితో కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలకు ప్రజా ఉద్యమాలకు పదులు పెట్టి మరింతకు ముందుకు పోవాలని అన్నారు. ఖమ్మం మున్సిపల్ ఫ్లోర్ లీడర్‌గా నగరంలోని అనేక సమస్యలు పరిష్కారం కొరకు ఉదయ్ కుమార్ నడిపిన పోరాటం చాలా గొప్పదని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు బల్లా సాయికుమార్, సీపీఐ నాయకులు బల్లా సాయికుమార్, పడిసిరి శ్రీనివాసరావు, ఏఐవైఎఫ్ నాయకులు దానియేలు ప్రదీప్, కొలిపాక శివ, భరణి, హరీష్, అయినాల రామకృష్ణ, ఎస్‌వీఎస్‌నాయకుడు, కలగర ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నఅరుణాచలంలో ముగిసిన మహాశివరాత్రి వేడుకలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం చిన్న అరుణాచలంలో మహాశివరాత్రి వేడుకలు వైభవంగా ముగిసినట్లు ఆలయ వ్యవస్థా పకుడు శివనాగస్వామి తెలిపారు. మహాశివరాత్రి వేడుకల అనంతరం ఆలయ సిబ్బంది సమక్షంలో హుండీ లెక్కింపులు నిర్వహించి రాబడి ఖర్చు వివరాలను ఐటి వారికి సమర్పించినట్లు ఆయన తెలిపారు. అభిషేకం టిక్కెట్‌ల ద్వారా రూ.65వేలు, గోత్ర నామాల ద్వారా రూ.20వేలు, హుండీ లెక్కింపులు ద్వారా రూ.48వేలు, ప్రసాదాల ద్వారా రూ.20వేలు, ఒక్క షాపు ద్వారా రూ.500లు, మొత్తం రూ.1,35,500లను రాబడి వచ్చిందని, ఖర్చులు వివరాలు ఆలయ రికార్డుల్లో పొందుపరిచామని, మహాశివరాత్రి వేడుకలు విజయవంతం చేసిన భక్తులందరికి అరుణాలేశ్వర స్వామి కరుణాకటాక్షం కలగాలని, వేడుకలు విజయవంతం చేసినందుకు భక్తులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## గొంగడి త్రిషను అభినందించిన కాంగ్రెస్ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి తెల్లం నరేష్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఇటీవల ఐసీసీ నిర్వహించిన అండర్-19 ఉమెన్స్ టీ20 వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ ఉమెన్స్ టీంపై గెలుపొంది ఇండియా ఉమెన్స్ టీం ఛాంపియన్‌గా నిలబెట్టడంలో ముఖ్యభూమిక పోషించిన భద్రాచలం ముద్దుబిడ్డ గొంగడి త్రిషను టీపీసీసీ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి తెల్లం నరేష్ మంగళవారం హైద్రాబాద్‌లో కలిసి అభినందించారు. దుమ్ముగూడెం మండలం సీతానగరం గ్రామానికి చెందిన తెల్లం నరేష్‌కు ఇటీవల టీపీసీసీ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా ఆ పార్టీ నియమించింది. భద్రాచలం ముద్దుబిడ్డ గొంగడి త్రిష భారతదేశం గర్వించదగ్గ ప్రతిభను కనపరిచిందని, హైద్రాబాద్‌లోని వెస్ట్ మారేడుపల్లిలో గొంగడి త్రిషను మర్యాదపూర్వకంగా కలిసిన తెల్లం నరేష్ త్రిషకు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానించి భవిష్యత్తులో మరెన్నో చిరస్మరణీయ క్రికెట్ ఇన్నింగ్స్‌లు ఆడుతూ భారతదేశానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా గొంగడి త్రిషకు తగిన ప్రోత్సాహం అందించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. హై కోర్టు న్యాయవాది పెనుబల్లి రమేష్‌బాబు, పాల్గొన్నారు.

## ఏఐసీసీ సభ్యుడిగా పొదెంను నియమించడం పట్ల హర్షం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఆలిండియా కాంగ్రెస్ కమిటీ సభ్యుడిగా భద్రాద్రికొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్యను నియమించడం పట్ల ఆ పార్టీ జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడు కనుబుద్ధి దేవా హర్షం వ్యక్తం చేశారు. అఖిలభారత కాంగ్రెస్ కమిటీలో భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్యను నియమించడం సంతోషదగ్గ విషయమని, అంచెలంచెలుగా పార్టీలో ఎదుగుతూ, ఏఐసీసీలో సభ్యుడిగా పొదెం వీరయ్యను నియమించడం ఆయన పార్టీకి చేసిన కృషికి అద్దం పడుతుందని దేవా తెలిపారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో వచ్చే ఎన్నికల్లో 5 అసెంబ్లీ స్థానాలలో పొదెం వీరయ్య నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాలలో గెలుపొందుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వచ్చే ఎన్నికలలో ప్రజలు గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని, వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కేంద్రం, రాష్ట్రంలో అధికారం చేజెక్కించుకోవడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## నందులచెలక గ్రామంలో సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని నందులచెలక గ్రామంలో గిరిజన ఇలవేల్పు దేవతలు అయిన సమ్మక్క సారలమ్మల జాతర మంగళవారం ప్రారంభమైంది. జాతర మొదటి రోజున మండెమెలుగుట కార్యక్రమంతో జాతరను ప్రారంభించారు. ఈ సందర్భంగా నడికుడి గ్రామపంచాయతీ సర్పంచ్ తెల్లం రామకృష్ణ, ఎంపీటీసీ సోడె తిరుపతిరావు, దేవర బాలలు వర్సా సుబ్బారావు, ఆలయ పూజారి వర్సా సీతయ్య, పలువురు గ్రామపెద్దలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతరకు అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి జాతరను విజయవంతం చేయాల్సిందిగా నిర్వహకులు తెలిపారు.



## మూడు పంచాయతీల జీవోను రద్దు చేయండి ..

**-సీతమ్మసాగర్ ప్రాజెక్టు భూ నిర్వాసితులను ఆదుకోండి ..**
**-భద్రాద్రిబిడ్డ అయిన క్రికెట్ క్రీడాకారిణి త్రిషకు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం అందేలా చూడండి**
**-గవర్నర్ తమిళసై సౌందరరాజన్‌ను కోరిన ఎమ్మెల్యే వీరయ్య**

*భద్రాచలం, ప్రభాతవార్త :*

భద్రాచల శాసనసభ్యులు పొదెం వీరయ్య తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళసైని రాజ్‌భవన్‌లో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా గవర్నర్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఎమ్మెల్యే పొదెం వీరయ్య మాట్లాడుతూ .. మూడు పంచాయతీల జీవో 45 రద్దు, తెలంగాణ రాష్ట్ర శాసనసభలో అనైతికంగా ప్రవేశపెట్టినటువంటి, ఆమోదించినటువంటి తీర్మానాన్ని చట్టం చేయవద్దని, సీతమ్మ సాగర్ ప్రాజెక్ట్ కొరకు రైతుల భూములను అతి తక్కువ నష్టపరిహారంగా రూ.8లక్షలకు తీసుకుంటున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆ నష్టపరిహారాన్ని 30 లక్షలకు పెంచాలని కోరుతూ వినతిపత్రం అందించారు. పుణ్యక్షేత్రమైె భద్రాచలం ప్రాంతాన్ని మూడు పంచాయతీలుగా విభజించడానికి భద్రాచలం ప్రజానీకం ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నారని, రాష్ట్ర విభజన నంతరం ముంపు మండలాలు ఏపీలో కలపటం వల్ల భద్రాచలం ప్రాంతం రెండు కిలో మీటర్ల లోపే ఉందని, ఇప్పటికే డంపిండ్ యార్డ్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న భద్రాచలాన్ని మూడు ముక్కలుగా విభజిస్తే భద్రాచల ప్రజలు సాంకేతికంగా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, జీవో నెంబర్ 45 ద్వారా అసెంబ్లీలో ఆమోదం పొంది మీ దగ్గరికి వచ్చిన మూడు పంచాయతీల బిల్లును పున పరిశీలన చేసి రద్దు పరచాలని ఆ వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. అంతేకాకుండా పుణ్యక్షేత్రమైన భద్రాచలం ప్రాంతఅభివృద్ధికి విషయమై కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి నిధులు మంజూరు చేసే విషయంలో సహాయం చేయాలని కోరామని, దుమ్ముగూడెం మండలం సీతమ్మ సాగర్ భూ నిర్వాసితులకు ప్రభుత్వం నుంచి ఇచ్చే నష్టపరిహారం సరిపోయిందని, నష్టపరిహారాన్ని రూ.30 లక్షలకు పెంచాలని అసెంబ్లీ వేదికగా శాసనసభ్యుడిగా నేను వివరించిన ప్రభుత్వం దృష్టి సారించలేదని, తమరు ఆలోచించి రైతులకు న్యాయం చేసే విధంగా సహాయం చేయాలని కోరినట్లు పేర్కొన్నారు. భద్రాచలం ఆడబిడ్డ గొంగడి త్రిష అండర్ 19 ఉమెన్స్ క్రికెట్ టీంలో అద్భుతమైన ప్రతిభను కనబరిచి ప్రపంచ కప్ సాధించడంలో కీలక భూమిక పోషించిన ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం అందలేదని, సహాయం అందే విధంగా తమరు సిఫార్సు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరేళ్ళ నరేష్, టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, బోగాల శ్రీనివాస్‌రెడ్డి, భద్రాచల హోటల్ అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, తెల్లం నరేష్, బూర లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితురాలికి చేయూత ట్రస్ట్ చేయూత

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

మండల పరిధిలోని మొరంపల్లి బంజర గ్రామంలో గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న చేతుల అలివేలు అనే మహిళకు మంగళవారం అదే గ్రామానికి చెందిన చేయూత ట్రస్ట్ రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కైపు లక్ష్మీనారాయణరెడ్డి, సభ్యులు మేడం లక్ష్మిరెడ్డి, జక్కిరెడ్డి మల్లారెడ్డి, పుట్టి రాజేష్, కామిరెడ్డి వెంకటరెడ్డి, కైపు నాగిరెడ్డి, కైపు రామచంద్రారెడ్డి, వేముల సురేష్, గంట మస్తాన్‌బాబు, సెనగ మల్లేశ్వరరావు, హనీఫ్ బొబ్బల వెంకటరామిరెడ్డి, కామిరెడ్డి నర్సింహరెడ్డి, కామసాని వెంకటేశ్వర్లు, కామసాని సాయి, కర్నాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన తాళ్లూరి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

మండలంలోని ఇరవెండి గ్రామంలో తాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తాళ్లూరి భారతి జ్ఞాపకార్థంగా ఈనెల 9వ తేదీ నుంచి నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు వేడుకలకు శాసనసభ్యులు, రేగా కాంతారావు హాజరై, టోర్నమెంట్‌లో విజేతగా నిలిచిన వారికి నగదుతో పాటు బహుమతులను ప్రధానం చేశారు. మొదటి బహుమతి రూ.20వేలు, ద్వితీయ బహుమతి రూ.15వేలు క్రీడల్లో గెలుపొందిన వారికి అందజేశారు. ప్రతి ఒక్కరు క్రీడాకారులకు అండగా నిలవాలని, వాళ్ల ప్రతిభాను గుర్తించి ప్రోత్సహించాలని కోరారు.

## రూ.4 కోట్ల 80 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

మండలంలోని మర్రికుంట గ్రామం నందు వయా వేపలగడ్డ వరకు సుమారు రూ.2కోట్ల అంచనా నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు మంగళవారం శాసనసభ్యులు రేగా కాంతారావు శంకుస్థాపన చేశారు. నకిరిపేట నుండి ఉప్పుసాక వరకు వయా గోపాలపురం వరకు సుమారు రూ.2కోట్లు అంచనా వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఆర్ అండ్ బి రోడ్డు నుంచి చెరువు సింగారం వరకు సుమారు రూ.80లక్షల అంచనా వ్యయంతో శంకుస్థాపన చేశారు. రేగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలులో రాష్ట్ర ప్రభుత్వం దేశానికి రోల్ మోడల్ గా ఉన్నదని అన్నారు. రాష్ట్రంలో విన్నూత కార్యక్రమాలను అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దే అని అన్నారు.

## డాక్టరేట్ పొందిన సుజాతకు ఘన సన్మానం



*మధిర, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :*

మధిర ప్రభుత్వం డిగ్రీ కళాశాలో ఒప్పంద కామర్స్ అధ్యాపకురాలు పూరేటి సుజాతకు డాక్టరేట్ లభించింది. ప్రొఫెసర్ డా॥ హరిఓం పర్యవేక్షణలో ఆమె భారతదేశంలోని కంపెనీల విలువ పెంచటంలో కార్పొరేట్ గవర్నెన్స్ యొక్క పాత్ర అనే అంశంపై పరిశోధనాత్మక గ్రంథం సమర్పించారు. దీంతో జార్ఖండ్ రాష్ట్రంలోని రాధా గోవింద్ విశ్వవిద్యాలయం నుంచి పూరేటి సుజాతకు డాక్టరేట్ ప్రకటించగా ప్రిన్సిపాల్ ఏఎల్ఎణ్ శాస్త్రి అధ్యాపకులు మంగళవారం అభినందించారు.

## నేటి నుండి చిలుకూరులో కంటి వెలుగు

*మధిర, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :*

బుధవారం నుండి మండల పరిధిలోని చిలుకూరు గ్రామంలో కంటివెలుగు చిబ్రాణి నిర్వహిస్తున్నట్లు దెందుకూరు పీహెచ్‌సీ వైద్యాధికారి డా॥ పృథ్వి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 9గంటలకు మధిర గ్రామంలోని పాత హైస్కూల్ క్యాంపస్‌లో శిభిరాన్ని ప్రారంభించనున్నట్లు డా॥ పృథ్వి కంటి వెలుగు డా॥ కె సునీత తెలిపారు. ఈ క్యాంపుకు కావాల్సిన ఏర్పాట్లు మధిర ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి, సర్పంచ్ నిడమనూరి సంధ్యవంశీ, గ్రామ సెక్రటరీ మాధవి, శానిటేషన్ పనులు టెంట్లు ఏర్పాటు చేస్తున్నారు. చిలుకూరు గ్రామంలోని ప్రజలు 18సంవత్సరాలు నిండిన వారు ఆధార్ కార్డుతో వచ్చి తెలంగాణ కంటివెలుగు ప్రోగ్రాంను ఉపయోగించుకోవాలని కోరారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి: లింగాల



*ఎర్రుపాలెం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :*

మండలం బుచ్చిరెడ్డిపాలెంలో సీసీ రోడ్లకు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన, గాయపడినటువంటి కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం తహశీల్దార్ తిరుమలచారి, ఎంపీడీవో శ్రీనివాసరావు, మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామకృష్ణ, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పంపి సాంబశివరావు, బుచ్చిరెడ్డిపాలెం సర్పంచ్ ఎర్రమల రేణుక, ఎర్రమల కృష్ణారెడ్డి, ఎంపీటీసీలు సగృతి కిషోర్, కొండిపాటి సాంబశివరావు, ప్రకాష్, ఇనుపూరు భాస్కర్ నారాయణరెడ్డి, దేవరకొండ రవి, మొగిలి అప్పారావు, వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, టీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిటీ నియామకం

*ఎర్రుపాలెం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :*



ఎర్రుపాలెం మండల పరిధిలో నర్సింహాపురం గ్రామానికి చెందిన యరమల జనార్ద న్‌రెడ్డిని గ్రామ శాశ అధ్య క్షులుగా, వెంకటాపురం గ్రామ రశాఖ అధ్యక్షులుగా లక్కిరెడ్డి కృష్ణారెడ్డిని నియ మించినట్లు బీఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు పంబి సాంబశివరావు, కార్యదర్శి యన్నం శ్రీనివాస్‌రెడ్డిలు తెలిపారు.




## మృత్యుంజయస్వామి వారి ఆదాయం రూ. 30.23లక్షలు



*మధిర, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :*

మధిర పట్టణంలో వైరా నది తీరాన వేంచేసి ఉన్న మహిమాన్వితశ్రీ మృత్యుంజయ స్వామి ఆలయ హుండీ ఆదాయం రూ. 30.23లక్షలుగా ఇఓ కొత్తూరు జగన్మోహన్‌రావు మంగళవారం తెలిపారు. ఆలయ హుండి లెక్కింపును ఆలయ చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరరావు, కమిటీ సభ్యుల సమక్షంలో నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా హుండీ ఆదాయం రూ. 5,09,2358లు ప్రత్యేక దర్శనాలు, అభిషేకాల ద్వారా రూ. 1.68లక్షలు, కొబ్బరికాయలు, కొబ్బరిచిప్పలు, లడ్డు ప్రసాదం ద్వారా రూ. 1లక్ష 25వేలు, దుకాణాల ద్వారా రూ. 1,62లక్షలు, జాయింట్ వీల్ ద్వారా రూ. 20,01లక్షలు, కళ్యాణ కట్నాలు ఇతర పూజల ద్వారా రూ. 40వేలు ఆదాయంగా వచ్చినట్లు ఈవో తెలిపారు. గత ఏడాది కంటే రూ. 9.64లక్షలు అదనంగా వచ్చాయన్నారు.

## మిత్రుని జ్ఞాపకార్దం అన్నదానం



*మధిర, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :*

ప్రభుత్వ ఉపాధ్యాయుడు కెఆర్ఐ ప్రసాద్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం ఆయన కుటుంబ సభ్యులు, మిత్రులు అన్నవితరణ చేశారు.మెయిన్‌రోడ్ నందు గల శ్రీ సిద్ధి వినాయక దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రముఖ వైద్యులు డా॥ వాసిరెడ్డి రామనాథం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు మార్పీడి పుల్లారావు, పట్టణ అధ్యక్షులు మల్లాది హన్మంతరావు, రాష్ట్ర పార్టీ బాధ్యులు మైనిడి జగన్, మేడేపల్లి రాణి, కెఆర్ఐ మిత్రులు రావిరాల శశికుమార్, ఆర్ రంగారావు, కోటా జయరాజు,కోనజగదీష్ పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



*మధిర, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని చిలుకూరు గ్రామానికి చెందిన లబ్దిదారులకు సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క సిపారసుతో సీఎం రిలిఫ్ ఫండ్ నుండి మంజూరైన చెక్కులను మంగళవారం పంపిణీ చేశారు. పట్టణంలోని కాంగ్రెష్ పార్టీ కార్యాలయం కేశవభవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ అద్యక్షుడు సూరంశెట్టి కిషోర్ లబ్దిదారులైన ఆర్ శిరీషకు రూ. 22,500లు, ఎస్ సాయికుమార్‌కు రూ. 24వేలు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మధిర మండల నాయకులు కర్నాటి రామారావు, పారుపల్లి విజయకుమార్, తలుపుల వెంకటేశ్వర్లు, దారా బాలరాజు, సక్ర్త జహంగీర్, ఆదిమూలం శ్రీనివాసరాఆవు, మాగం ప్రసాద్, బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.




# రూ.10 కోట్ల వ్యయంతో మినీ ట్యాంక్‌బండ్ నిర్మాణం

- బంగారుజాల కాజ్‌వేకు రూ.8 కోట్లు
- ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు



**పాల్వంచ, ఫిబ్రవరి 21 - ప్రభాతవార్త:** పాత పాల్వంచలోని చింతలచెరువు కట్టపై రూ.10 కోట్ల వ్యయంతో మినీ ట్యాంక్‌బండ్ నిర్మాణం చేపట్టనున్నామని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని పాత పాల్వంచలో మంగళవారం వనమా నీటిపారుదల శాఖ, మున్సిపల్ అధికారులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. పాత పాల్వంచ పెట్రోల్ బంక్ నుంచి కొమ్ముగూడెం వరకు 50 అడుగుల వెడల్పుతో చింతలచెరువు కట్టను విస్తరించనున్నామన్నారు. కట్ట మొత్తం బీటీ రోడ్డుతో నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ మినీ ట్యాంక్‌బండ్‌లో డివైడర్, సెంట్రల్ లైటింగ్, రైలింగ్, రివిట్‌మెంట్, టైల్స్ లాంటి సదుపాయాలు కల్పించనున్నామన్నారు. మహిళల కోసం బతుకమ్మ ఘాట్ నిర్మించనున్నామన్నారు. సందర్శకులు విశ్రాంతి తీసుకోవడానికి 3 బానయంబ్ హట్‌లు నిర్మించనున్నామన్నారు. పబ్లిక్ టాయిలెట్స్, గ్రీనరీ, వాకింగ్ ట్రాక్, తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయనున్నామన్నారు. రూ.8 కోట్లతో బంగారుజాల వద్ద కాజ్ వే నిర్మాణం చేయనున్నామన్నారు. ఇందుకోసం సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, ఇరిగేషన్ ఈఈ అర్జున్, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, డీఈ మురళి, ఇరిగేషన్ డీఈ రాణి, ఏఈ సరస్వతి, జేఈ మంగు, బీఆర్ఎస్ నాయకులు మచ్చా శ్రీనివాసరావు, కొత్వాల సత్యనారాయణ, మంతపురి రాజుగౌడ్, ఎస్వీఆర్‌కే ఆచార్యులు, మల్లెల శ్రీరామమూర్తి, మహిపతి రామలింగం, కాల్వ ప్రకాశ్‌రావు, బండి చిన్న వెంకటేశ్వర్లు, దాసరి నాగేశ్వరరావు, కొత్తపల్లి సోమయ్య, నవభారత్ ఆనంద్‌లు పాల్గొన్నారు.



## మైనార్టీ రుణాల లబ్దిదారుల ఎంపిక పూర్తి చేయాలి



**కొత్తగూడెం, ఫిబ్రవరి 21 - ప్రభాతవార్త:** మైనార్టీ రుణాలకు ధరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల ఎంపికను వెంటనే పూర్తి చేయాలని జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఎండీ యాకూబ్‌పాషా అధికారులను కోరారు. జిల్లాలోని 23 మండలాల్లో, 4 మున్సిపాలిటీల్లో 70 యూనిట్లకు గాను 3377 మంది నిరుద్యోగ మైనార్టీలు రుణాల కోసం ధరఖాస్తు చేసుకున్నారని, జూలూరుపాడు మండలం మణుగూరు, ఇల్లెందు, మున్సిపాలిటీల్లో మినహా మరే ఇతర చోట రుణాల ఎంపిక ప్రక్రియ ప్రారంభించడానికి నోచుకోలేదని అన్నారు. గత ఆరేండ్లుగా ప్రభుత్వం రుణాల నోటిఫికేషన్ జారీ చేయలేదన్నారు. అంతేకాకుండా గత డిసెంబర్‌లో అరకొరగా రుణాలను ప్రభుత్వం ప్రకటించగా జిల్లాలోని పలు మండలాల ఎంపీడీవోలు, మున్సిపల్ అధికారులు మైనార్టీల రుణాల ఇంటర్వ్యూలను నిర్వహించకుండా కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు మైనార్టీల పట్ల నిర్లక్ష్యాన్ని వీడి, మైనార్టీ రుణాల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని కోరారు.

## ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

**లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 21 - ప్రభాతవార్త:**



అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని శ్రీనగర్‌కాలనీ పంచాయతీ పరిధిలోని ఇందిరానగర్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. సీడీపీవో కనకదుర్గ పాల్గొని మాతృభాష ఔన్నత్యాన్ని వివరించారు. ప్రాథమిక దశ నుంచే మాతృభాషపై మమకారం పెంచుకోవాలని, తద్వారా భవిష్యత్తులో మాతృభాష అంతరించకుండా ఉంటుందని అన్నారు. ఎస్‌జీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహ్మద్ ఖాసీం, హెచ్ఎం జ్యోతిరాణి, ఎస్ఎంసీ చైర్మన్ చాంద్‌పాషా, టీచర్లు ఇన్నయ్య, సరస్వతి, పేరెంట్ కల్యాణి, లోగాని శ్రీనివాస్, ఎండీఎం వర్కర్లు స్రవంతి, భాగ్యలక్ష్మీలు పాల్గొన్నారు.

## కార్మికులు, జర్నలిస్టుల కోసం ఉచిత వైద్య శిబిరం



**పాల్వంచ, ఫిబ్రవరి 21 - ప్రభాతవార్త:** పాల్వంచలోని డీఏవీ స్కూల్ కేటీపీఎస్ క్యాంపస్‌లో ఈ నెల 26వ తేదీన కేటీపీఎస్ ఉద్యోగులు, కార్మికులు, జర్నలిస్టుల కోసం డాక్టర్ జీఎస్ఆర్ ట్రస్టు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. హైదరాబాద్ యశోద ఆస్పత్రి సహకారంతో నిర్వహిస్తున్న ఈ శిబిరం ఉదయం 10 గంటల నుంచిసాయంత్రం 4 గంటల వరకు వైద్య పరీక్షలు చేసానతరు. కేటీపీఎస్ ఉద్యోగులు, కార్మికులు, జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు తెలిపారు. వైద్య శిబిరంలో ఉచిత కన్సల్టేషన్, మందులు ఇవ్వడంతో పాటు వైద్య నిర్వహణ పరీక్షలు చేసి అవసరమైన వారికి ఫ్రీగా సర్జరీలు కూడా చేస్తారని, 9000037676, 9000086767, 9000074646, 9504006999 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## మోడల్ స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశానికి ఎంపికలు

**పాల్వంచ, ఫిబ్రవరి 21 - ప్రభాతవార్త:** ఐటీడీఏ పీవో గౌతమ్ పోట్రు ఆదేశానుసారం డిప్యూటీ డైరెక్టర్ రమాదేవి గిరిజన సంక్షేమశాఖ పరిధిలో నిర్వహించబడుతున్న మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని (బాలురు), మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కావనపల్లి (బాలికలు)లో 2023-24 విద్యా సంవత్సరానికి 5వ తరగతి ఇంగ్లీష్ మీడియంలో ప్రవేశాలకు జిల్లాకు చెందిన విద్యార్థులు జిల్లా స్థాయి ఎంపికలో మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని పాల్వంచ మండలంలో ఈ నెల 25 నుంచి 28వ తేదీల్లో ఎంపికను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 5వ తరగతిలో ప్రవేశాల కోసం 9 నుంచి 11 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన విద్యార్థులు కుల ధృవీకరణ పత్రం, స్టడీ సర్టిఫికెట్లతో హాజరుకావాలని, పూర్తి వివరాలకు స్పోర్ట్స్ ఆఫీసర్ ఎం.వీరానాయక్ 8978477345 నంబర్‌కు సంప్రదించాలని హెచ్ఎం ఎస్.చందు తెలిపారు.

## డిగ్రీ కళాశాలలో ఘనంగా మాతృభాషా దినోత్సవం

**పాల్వంచ, ఫిబ్రవరి 21 - ప్రభాతవార్త:** పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ చిన్నప్పయ్య అధ్యక్షతన జరిగిన సదస్సులో ఆయన ప్రసంగించారు. అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ ఆవిర్భావ వికాసాలు, చారిత్రక నేపథ్యాన్ని కూలంకషంగా వివరించారు. మాతృమూర్తి గొప్పతనం, పుట్టినప్పటి నుంచి నుంచే తెలుగుపట్ల ఆసక్తితో ఉండాలని, తెలుగుభాష తల్లిపాల వంటిదని, పరాయిభాష పోతపాలవంటిదని అన్నారు. తెలుగుభాషను ప్రేమించాలని, పరాయి భాషను గౌరవించాలని అన్నారు. తెలుగు భాషా అధ్యాపకుడు కే.కార్తీక్‌ను సన్మానించారు. ఈ సదసునసలో డాక్టర్ వెంకటేశ్వర్లు, విజయ్‌కుమార్, అరుణకుమారి, వనజ, రాంబాబు, కే.రాంబాబు, పి.శ్రీనివాస్, మ్యాథ్స్ శ్రీనివాస్, విజయప్రసాద్, శ్రీదేవి, విమల, దీపిక, హారిక, భాస్కర్, లీలా, సౌమ్య, పూర్ణచందర్‌రావు, కరుణాకర్‌లు పాల్గొన్నారు.



## సరైన పత్రాలు లేకపోతే కట్టడాలను కూల్చివేస్తాం

- 'వార్తా' కథనానికి స్పందన
- తెరపైకి రానున్న అసలు కబ్జాదారులు..?

**పాల్వంచ, ఫిబ్రవరి 21 - ప్రభాతవార్త:** వార్తా దినపత్రికలో మంగళవారం ప్రచురితమైన 'రియల్టర్ల చేతుల్లో విలువైన ప్రభుత్వ భూములు...' అనే కథనానికి రెవెన్యూ అధికారులు స్పందించారు. వెంటనే మంగళవారం సంబంధిత స్థలానికి వెళ్లి విచారణ చేపట్టారు. అయితే ఈ భూములకు సంబంధించి ఏమైనా పత్రాలు ఉన్నా తమకు చూపించాలని చెప్పారు. ఈ సందర్భంగా పాల్వంచ తహసీల్దార్ రంగాప్రసాద్ 'వార్తా' ప్రతినిధితో మాట్లాడుతూ... సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలన చేశాం. ఈ ల్యాండ్‌కు సంబంధించి పత్రాలన్ని తీసుకురావాలని చెప్పాను. ఎవరుంటే వారికాగితాలు చూపించాలని చెప్పాము. లేకపోతే కూల్చివేసి మేమే ఆ భూమిని స్వాధీనం చేసుకుంటాం అన్నాం. అయితే కొందరు ఈ ల్యాండ్ కోర్టు ఆర్డర్ ఉందని చెప్పున్నారు. అద్దైనా సరే చూపించాలని చెప్పాం. కాని ఎవరూ ఏమీ చూపించలేదు. అయితే అదంతా అసైన్డ్ భూములే. వారికి రెండు రోజులు సమయం ఇచ్చాం. రెండు రోజుల్లో ఆ భూములకు సంబంధిత పత్రాలు సమర్పించకపోతే వాటిని స్వాధీనం చేసుకుంటాం. ఎలాంటి నిర్మాణాలు ఉన్నా వాటిని వెంటనే తొలగించడం జరుగుతుంది.

**- తెరపైకి రానున్న అసలు కబ్జాదారులు..?**

పాల్వంచలో కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూములను అప్పనంగా కబ్జా చేసుకొని దర్జాగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుంటున్న వారి గుట్టురట్టు అయ్యే సమయం ఆసన్నమైందని పలువురు చెప్పున్నారు. మంగళవారం వార్తా పత్రికలో ప్రచురితమైన కథనానికి స్వయంగా తహసీల్దార్ స్పందించి సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలన చేయడం, వాస్తవాలను తెలుసుకొని సరైన ఆధారాలు చూపించాలని అక్కడి వారికి చెప్పారు. అయితే అసలు ఈ భూమిని కబ్జా చేయడానికి ఎవరు ప్రోత్సహిస్తున్నారు, దీని వెనుక ఎవరెవరి హస్తం ఉంది... అధికారులు యాక్షన్ తీసుకున్నా రియల్టర్లు తగ్గుతారా, లేదా అధికారం, పలుకుబడిని ఉపయోగించుకొని ఈ విషయాన్ని సద్దుమణిగిస్తారా..? అంటూ ప్రజలు పలు రకాల అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు.



# బహుజనుల పట్ల కేసీఆర్ వైఖరి గర్హనీయం

## - దళిత ఎమ్మెల్యే మరణిస్తే ప్రభుత్వ లాంఛనాలు వర్తించవా : కామేష్

కొత్తగూడెం, ఫిబ్రవరి 21 - ప్రభాతవార్త: బహుజనుల పట్ల కేసీఆర్ వైఖరి గర్హనీయమని, ఐదు సార్లు ఎమ్మెల్యేగా చేసిన దళిత ఎమ్మెల్యే సాయన్న మరణిస్తే ప్రభుత్వ లాంఛనాలు వర్తించవా అని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మంగళవారం పార్టీ శ్రేణులతో కలిసి కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న అంత్యక్రియలు అధికార లాంఛనాలతో నిర్వహించనందుకు నిరసనగా పోస్టాఫీస్ అంబేద్కర్ విగ్రహం ఎదుట ప్లకార్డులతో నిరసన తెలిపారు. మరణించిన వారి హోదా వారు చేసిన సేవతో సంబంధం లేకఉండా తమకు నచ్చిన వారికి అధికారికంగా అంత్యక్రియలు జరిపిస్తున్న ప్రభుత్వం ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన దళిత ఎమ్మెల్యే విషయంలో ఇలా వ్యవహరిస్తుందా.?



అని కేవలం దళితుడు అనే ఒకే ఒక కారణంతో అంత్యక్రియలు అధికార లాంఛనాలతో చేయలేదని, ఆంధ్రావాళ్లు, సినిమా రంగం వాళ్లు చనిపోతే అధికార లాంఛనాలతో చేసే సీఎం కేసీఆర్ ఇప్పటికైనా తన పద్దతి మార్చుకోవాలని హితవు పలికారు. 9 సంవత్సరాలుగా అంబేద్కర్ జయంతి, వర్ధంతులకు నివాళులర్పించని సీఎం ఎవరైనా ఉన్నారా అంటే అది కేసీఆర్మాత్రమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో సాయి, మాలోత్ వీరు నాయక్, శనిగరపు నిరంజన్ కుమార్, బొక్క శేఖర్, సరోజ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.






## హాత్ సే హాత్ అభియాన్ జోడో యాత్ర మహబూబాబాద్, డోర్నకల్ ఇంచార్జిగా ఎడవల్లి

కొత్తగూడెం, ఫిబ్రవరి 21 - ప్రభాతవార్త:



కొత్తగూడెం నియోజకవర్గం హాత్ సే హాత్ అభియాన్ జోడో యాత్రలో భాగంగా టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ మహబూబాబాద్, డోర్నకల్ అసెంబ్లీ ఇంచార్జిగా నియమిసూనత టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్కుమార్ గౌడ్ ఉతనతర్వులు జారీ చేశారు. ఎడవల్లి మాట్లాడుతూ... తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను పూర్తి చేస్తానని, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నా బాధ్యత సక్రమంగా నిర్వర్తించి హాత్ సే హాత్ అభియాన్ జోడో యాత్రను భారీ జన సేకరణతో విజయవంతం చేస్తానని చెప్పారు.

## గ్రామసభలు నిర్వహించి పోడుసాగుదారులకు హక్కుపత్రాలు ఇవ్వాలి

ములకలపల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :




పోడుసాగుదారులకు హక్కుపత్రాలు ఇచ్చే క్రమంలో గ్రామసభలు నిర్వహించి అర్హులకు వాటిని అందించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గౌరి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ములకలపల్లిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోడు పట్టాలు మంజూరు విషయంలో అధికారులు హడావుడిగా గ్రామసభలు జరపకుండానే గ్రామసభలు జరిగినట్లు సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి సంతకాలు చేస్తూ తీర్మానం కాపీల్లో పోడు హక్కు పత్రాల్లో ఎన్ని ఆమోదించినవో ఎన్ని తిరస్కరించారో గ్రామాలు ఎన్నో ఎటువంటి విషయాలు రాయకుండా ఖాళీపేపర్లలో తీర్మానం కాపీలు సంతకాలు చేస్తూ పంపారని, వాస్తవానికి అటవీహక్కుల చట్టం ప్రకారం 2005, 2006 చట్టంలో నిబంధనలు గ్రామసభలో ఎఫ్ఆర్సీ కమిటీ తీర్మానాలు గ్రామసభలకు వచ్చిన విషయాలను అనుసరించి తీర్మానాలు రాయాలే కానీ గ్రామసభలో పెట్టకుండా పెట్టినట్లు ఉన్నత స్థాయి అధికారులే గుట్టుచప్పుడుగా సర్పంచ్లు, కార్యదర్శులతో సంతకాలు పెట్టించి హడావుడిగా కాగితాలు రాస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని మళ్లీ ఆగ్రామాల్లో గ్రామసభలు జరిపి పోడుదారులకు హక్కుపత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు పొడియం వెంకటేశ్వర్లు, కుంజా రామ్మూర్తి, కీసర వెంకట్రావు, వెంకటేశ్వర్లు, కూరం ప్రభాకర్, సోయం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రజకులపై కరెంటు అధికారుల వేధింపులు అరికట్టాలి : ముదిగొండ

ములకలపల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం రజకులకు ఇస్తున్న ఉచిత విద్యుత్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఈ పథకం వినియోగించుకునే రజకులపై ట్రాన్స్కో అధికారులు కరెంటు బిల్లులు కట్టాలని చేస్తున్న వేధింపులు వెంటనే అరికట్టాలని రజకసంఘం జిల్లా అధ్యక్షుడు ముదిగొండ రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ములకలపల్లిలో సంఘం ముఖ్యనాయకులతో మంగళవారం సమావేశం నిర్వహించగా ఈ సమావేశంలో ముదిగొండ మాట్లాడుతూ రజకులంతా ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలన్నారు. రజక లబ్ధిదారులకు తక్షణమే ప్రభుత్వం ఉచిత విద్యుత్ బిల్లుల బకాయిలు విడుదల చేయాలని, రజకుల కరెంటు బిల్లులు కట్టాల్సిన అవసరం అసలు లేదని, కరెంటు అధికారుల వేధింపులు ఆపనిపక్షంలో రజకులతో పాటు నాయీబ్రాహ్మణులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. రజకులకు రజకబంధు అందించి ఒక్కో కుటుంబానికి రూ.10లక్షలు ఇవ్వాలని, సొంత ఇంటి స్థలం కల్పించి రూ.3లక్షల పథకానికి దీనికి వర్తింప చేయాలని, రజక మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, అవమానాలు అరికట్టేలా రక్షణ చట్టం తేవాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు కందుకూరు రాంబాబు, ప్రదీప్, ప్రసాద్, నగేష్, భుజంగరావు, రవికుమార్, సత్యనారాయణ, నాగయ్య, సాంబ, రాంబాబు, వెంకటయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## బీఎంఎస్ ఆధ్వర్యంలో ఏరియా జీఎంకు వినతి

కొత్తగూడెం, ఫిబ్రవరి 21 - ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం ఏరియా పీవీకే 5 ఇంక్లైన్ గనిలో బీఎంఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మొగిలిపాక రవి ఆధ్వర్యంలో వేజ్బోర్డు 11 మిగిలిన విషయాలు అలవెన్స్లు, లీవులు తదితర విషయాలపై సమావేశం నిర్వహించారు. యాజమాన్యం ఉదాసిన వైఖరికి నిరసనగా కార్మిక సంఘ్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతరం ఏరియా జీఎంకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బీఎంఎస్ నాయకులు అశోక్ కుమార్, పవన్కుమార్, సంగం చందర్, కుమారస్వామి, దాసరి శ్రీనివాస్, ఆబిద్, శ్రీనివాస్, ఆనంద్, రవిగౌడ్, బడే రమేష్, వెంకన్న, రాజు యాదవ్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏ మృతికి ఎంపీపీ సంతాపం

లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 21 - ప్రభాతవార్త: మండలంలోని రేగళ్ల గ్రామ పంచాయతీకి చెందిన వీఆర్ఏ తేలూరి ఈశ్వరయ్య అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎంపీపీ భూక్యా సోనా ఆయన ఇంటికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు.



# పోడు భూములకు హక్కుపత్రాలు ఇవ్వాలని ఎమ్మెల్యేకు వినతి

ములకలపల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : రాచన్నగూడెం పంచాయతీలో రెవెన్యూ అధికారులు పోడు భూములకు సర్వే నిర్వహించి రెండేళ్లు దాటిందని, నేటికీ హక్కుపత్రాలు ఇవ్వలేదని రాచన్నగూడెం సర్పంచ్ కొర్సా గణపతి, ఎంపీటీసీ మడకం విజయ ఆధ్వర్యంలో పోడుదారులు మంగళవారం దమ్మపేట మండలం తాటి సుబ్బన్నగూడెంలో ఎమ్మెల్యే మెచ్చాను కలిసి వినతిపత్రం అందజేశారు. సర్వే పూర్తయినా నేటికీ హక్కుపత్రాలు రాలేదని ఆయన దృష్టికి తీసుకువెళ్లగా కలెక్టర్తో ఫోన్లో మాట్లాడి సమస్య పరిష్కరించాలని కోరగా త్వరలోనే గిరిజనులకు పోడు పట్టాలు



మంజూరవుతాయని కలెక్టర్ చెప్పినట్లు వారికి ఎమ్మెల్యే వివరించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉపసర్పంచ్ వగ్గెల వెంకటేష్, ప్రజాపంథా నాయకులు కుంజా సూర్యనారాయణ, పోతుగంటి లక్ష్మణ్, గ్రామస్థులు ఉన్నారు.

# ఆదివాసీలకు సోలార్ స్ట్రీట్ లైట్లు పంపిణీ చేసిన జిల్లా ఎస్పీ

## -సంఘవిద్రోహశక్తులకు సహకరించవద్దు

## -ఎస్పీ డాక్టర్ వినీత్.జి

**పినపాక ప్రభాతవార్త:**

మండల పరిధిలోని వలస ఆదివాసీ గ్రామమైన పిట్టతోగు గ్రామంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్.జి మంగళవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా సరైన రోడ్డు మార్గం లేని గ్రామానికి ద్విచక్రవాహనంపై సుమారు 4 కిలోమీటర్ల ప్రయాణం చేసి ఆదివాసీ గిరిజనులకు సోలార్ స్ట్రీట్ లైట్లు పంపిణీ చేశారు. గ్రామంలో ఉన్న గిరిజన కుటుంబలకు దోమతెరలు, బట్టలు, పిల్లలకు బిస్కెట్లు, పండ్లు పంపిణీ చేశారు. యువకులకు వాలీబాల్ కిట్లను పంపిణీ చేసి నూతనంగా ఏర్పాటు చేసన క్రీడా మైదానంలో స్థానిక యువకులతో కలిసి ఎస్పీ సరదాగా వాలీబాల్ ఆడారు. అనంతరం గ్రామస్తులు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. ఆదివాసీ గిరిజ గ్రామాల అబివృద్ధికి పోలీసు శాఖ ఎప్పుడు ముందు ఉంటుంది అన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని ఆయన అన్నారు. పాఠశాలకు వెళ్తున్న విద్యార్థులకు స్టడీ లాంప్స్ పుస్తకాలు అందించారు. త్రాగడానికి కనీసం మంచినీటి



సౌకర్యం లేని గ్రామాలలో బోర్లు వేయించి సోలార్ విద్యుత్‌తో మంచి నీటి సరఫరా చేయడం జరిగిందని, మరికొన్ని చోట్ల సరైన రహదారి లేక ఇబ్బంది పడుతున్న గ్రామాలకు రోడ్డు నిర్మించడం, వర్షాకాలంలో సీజల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలను అప్రమత్తం చేస్తూ వైద్యుల సహకారంతో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారని అన్నారు. ప్రజా జీవనానికి దూరంగా ఉంటూ అడవుల్లో జీవనం కొనసాగిస్తున్న ఆదివాసీ గిరిజనులకు ఎలాంటి సమస్యలు వచ్చిన వెంటనే స్పందించి వారితో మమేకమై వారి సమస్యలు తీర్చేందుకు పోలీసు శాఖ ఎప్పుడూ కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు. ఆదివాసీలు అడవికే పరిమితం కాకుండా వారి పిల్లలను పాఠశాలలో చేర్పించడం వలన వారికి మెరుగైన జీవితం అందించిన వాళ్ళం అవుతామని అన్నారు. మహిళలు, పిల్లలు, వృద్ధులకు అనారోగ్యం బారి పడకుండా వైద్య సిబ్బంది గ్రామంలో పర్యటించేందుకు ఉన్నతాధికారులతో మాట్లాడి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కనీసం విద్యుత్ సౌకర్యం లేని పిట్టతోగు వలస ఆదివాసీ గిరిజన గ్రామంలో రాత్రిపూట సంచారం కష్టంగా ఉన్న నేపథ్యంలో సోలార్ విద్యుత్ సహాయంతో గ్రామం మొత్తం విద్యుత్ వెలుగులు ఉండేందుకు సోలార్ వీధి దీపాలను అందజేశాం అన్నారు. ప్రపంచం మొత్తం సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందుతున్నప్పటికీ ఆదివాసీ గూడలో కనీస అవసరాలు లేకుండా, వారి జీవితం అడవిలోనే తెల్లారిపోతుందని అలా జరగకుండా ఉండాలంటే సంఘ విద్రోహ శక్తులకు దూరంగా ఉంటూ స్థానిక ప్రభుత్వాలకు, అధికారులకు సహకరించాలని పిలుపునిచ్చారు. గిరిజన ఆదివాసీ శాంతి భద్రతకు సహకరిస్తూ పోలీసు శాఖ అందిస్తున్న సేవా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని, అదేవిధంగా సంఘ విద్రోహశక్తులకు సహకరించకుండా దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.సాయిమనోహర్, మణుగూరు డిఎస్పి రాఘవేంద్రరావు, స్థానిక ఏడూళ్ళబయ్యారం సీఐ బి.రాజగోపాల్, ఎస్ఐ పటాన్, నాగుల్‌మీరా ఖాన్, సీఆర్పిఎఫ్ బలగాలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మంగలబోడు గొత్తికోయ గ్రామంలో సీడీపీవో పర్యటన

**చంద్రుగొండ, ఫిబ్రవరి 21 - ప్రభాతవార్త:**



మండలంలోని మద్దుకూరు గ్రామం సమీపంలో అటవీ ప్రాంతమైన మంగలబోడు గొత్తికోయ గ్రామాన్ని ఐసీడీఎస్ సీడీపీవో నిర్మలాజ్యోతి తన సిబ్బందితో, ఆరోగ్యశాఖ సిబ్బందితో కలిసి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా సాధారణ సందర్శనలో పాటుగా గర్భిణీలకు, బాలింతలకు, యుక్త వయస్సు బాలికలను పోషకాహారంపై అవగాహన కల్పించారు. పసిపిల్లలకు తల్లిపాలు రెండేళ్ల పాటు ఖచ్చితంగా ఇచ్చే విధంగా తల్లులకు అవగాహన కల్పించారు. అదే విధంగా అనారోగ్యంతో బలహీనంగా ఉన్న శిశువు గృహాన్ని దర్శించి పిల్లలకు దుస్తులు పండ్లు అందించారు. ఐసీడీఎస్ సిబ్బంది అక్కడి గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు పాలు, గుడ్లు, బియ్యం, నూనె, పప్పు తదితర వాటిని అందించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సుశీల, అంగన్‌వాడీ టీచర్ శోభారాణి, పి.అనీత, ఆయా రమ పాల్గొన్నారు.

# మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం

**చుంచుపల్లి, ఫిబ్రవరి 21 - ప్రభాతవార్త:**



చుంచుపల్లి మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం మండల అద్యక్షురాలు బాదావత్ శాంతి అధ్యక్షతన మంగళవారం మద్యాహ్నం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. గౌరవ ప్రజా ప్రతినిధులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మండల పరిధిలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. మండలంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు. నీటి వసతి కోసం ఎస్టిమేషన్స్ ఏఈలు త్వరితగతిన అందజేయడం లేదని సర్పంచ్‌లు ఫిర్యాదు చేశారు. పోడు భూముల కోసం పట్టా పాస్ పుస్తకాలు కూడా సిద్ధమయ్యాయని తహసీల్దార్ ప్రకటించారు. త్వరలోనే సీఎం కేసీఆర్ చేతుల మీదుగా పంపిణీని ప్రారంభిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఎంపీడీవో సకినాల రమేష్, ఉపాధ్యాక్షుడు మల్లికార్జున్, తహసీల్దార్ కృష్ణప్రసాద్‌లు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక, మట్టి రవాణాలకు భారీగా జరిమానా

**పాల్వంచ, ఫిబ్రవరి 21 - ప్రభాతవార్త:**

పాల్వంచ మండలంలో ఇసుక, మట్టి అక్రమ రవాణా జరుగుతుందని, ఈ విషయంలో జూలై 2022 నుంచి నేటి వరకు రెవెన్యూ, పోలీసులు సంయుక్తంగా దాడులు జరిపారు. మొత్తం 23 లారీలు, 17 ట్రాక్టర్లు 3 జేసీబీలు పట్టుకొని మొత్తం రూ.12,65,000 జరిమానా విధించినట్లు పాల్వంచ తహసీల్దార్ రంగాప్రసాద్ తెలిపారు. వసూలు చేసిన జరిమానా ప్రభుత్వానికి చలానా రూపంలో కట్టినట్లు ఆయన చెప్పారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇసుక, మట్టి అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అనుమతులు లేకుండా రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.



# పీహెచ్‌సీలలో యాంటిబయాటిక్ ఇంజక్షన్లు అందుబాటులో ఉంచాలి

**జూలూరుపాడు, ఫిబ్రవరి 21 - ప్రభాతవార్త:**



పీహెచ్‌సీలలో యాంటిబయాటిక్ ఇంజక్షన్లు అందుబాటులో ఉంచాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి గోపాలరావు, ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు తెల్లం నరసింహారావుదొరలు డిమాండ్ చేశారు. పీహెచ్‌సీలలో యాంటీబయాటిక్ ఇంజక్షన్లు అందుబాటులో ఉంచాలని కోరుతూ డాక్టర్ ప్రదీపినతకి వినతి పత్రం అందించారు. గిరిజన ప్రాంతంలో విషజ్వరాలు, టైఫాయిడ్, మలేరియా జ్వరాలు వచ్చి పేద ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యాంటిబయాటిక్ ఇంజక్షన్లు అందుబాటులో లేకపోవడంతో బయట మందులషాపుల్లో కొనాల్సిన పరిస్థితి ఏర్పడిందని, దీంతో పేద రోగులు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని, ప్రభుత్వం అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వల్లోజి రమేష్, రాయల సిద్దు పాల్గొన్నారు.

# బాలుడిపై వీధికుక్క దాడి

## - తీవ్రంగా గాయాలు

**సుజాతనగర్, ఫిబ్రవరి 21 - ప్రభాతవార్త:**



మండలంలోని స్టేషన్ బేతంపూడి గ్రామానికి చెందిన బానోత్ యశ్వంత్ అనే బాలుడిపై పిచ్చికుక్క దాడి చేసిన ఘటనలో తీవ్రంగా గాయపడ్డాడు. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. స్టేషన్ బేతంపూడి గ్రామానికి చెందిన యశ్వంతో ఇంటి ఆవరణలో ఆడుకుంటుండగా పిచ్చికుక్క వచ్చి దాడి చేసింది. మెడను పట్టుకోవడంతో బాలుడు కేకలు వేశాడు. దీంతో అతని తాత బానోత్ లాల్యా దాన్ని విడిపించేందుకు వెళ్లాడు. వెంటనే ఆ కుక్క బాలుడిని వదిలి వృద్ధుడిపై దాడికి దిగింది. దీంతో బాలుడితో పాటు వృద్ధుడికి కూడా తీవ్ర గాయాలయ్యాయి. వీరిని కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు.

# పోలీసుల అదుపులో మావోయిస్టు సభ్యుడు

## - వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ వినీత్

**కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 21 - ప్రభాతవార్త:**



జిల్లాలోని చర్ల మండలం ఎర్రబోరు అటవీ ప్రాంతంలో చర్ల పోలీసులు, కొత్తగూడెం స్పెషల్ పార్టీ సిబ్బంది, 141 సీఆర్‌పీఎఫ్ సిబ్బంది సంయుక్తంగా నిర్వహించగా కూంబింగ్ ఆపరేషన్‌లో నిషేదిత సీపీఐ మావోయిస్టు పార్టీ శబరి ఎల్‌వోఎస్ కమాండర్ పద్దం కోసయ్య అలియాస్ కొవ్వాసి కోసయ్య అలియాస్ సందీప్‌ను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ వినీత్ చెప్పారు. ఎస్పీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. అరెస్టు కాబడిన నిషేదిత మావోయిస్టు సభ్యుడు పద్దం కోసయ్య 2017వ సంవత్సరంలో మావోయిస్టు పార్టీలో మిలీషియా సభ్యునిగా చేరాడు. అనంతరం 2018 సంవత్సరంలో దళ సభ్యునిగా చర్ల శబరి ఏరియా కమిటీలో నియమించబడ్డాడు. 2021వ సంవత్సరంలో ఏసీఎంగా ప్రమోషన్ పొంది చర్ల శబరి ఎల్‌వోఎస్ కమిటీ డిప్యూటీ కమాండర్‌గా నియమించబడ్డాడు. అనంతరం 2022 అక్టోబర్ నెల నుంచి శబరి ఏరియా ఎల్‌వోఎస్ కమాండర్‌గా పనిచేస్తున్నాడు. 2017వ సంవత్సరం నుంచి ఇప్పటి వరకు మిలీషియా సభ్యుడిగా, దళ సభ్యునిగా ఎల్ఎస్ఆర్ ఆయుధాన్ని కలిగి ఉండి ఇతర మావోయిస్టు సభ్యులు, మిలీషియా సభ్యులతో కలిసి పలు విధ్వంసకర సంఘటనల్లో పాల్గొన్నాడు. ఇతనిపై చర్ల పోలీస్ స్టేషన్‌లో 26 కేసులు, దుమ్ముగూడెం పోలీస్ స్టేషనలో ఒక కేసు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పరిధిలో 7 కేసులు, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో 8 కేసులు ఉన్నాయి. అరెస్టు కాబడిన నింధితుడు నుంచి ఐఈడీ ట్రైనింగ్ బుక్1, జిలటన్ స్టిక్స్ 10, ఎలక్ట్రిక్ డిటోనేటర్లు 2, కార్డేక్స్ వైర్ 2, టిఫిన్ బాక్సు1, మావోయిస్టు పార్టీ సాహిత్యం, సిరంజిలు 2, ఒక కిట్‌బ్యాగ్, మొబైల్ ఫోన్, చార్జర్‌లు ఉన్నాయి.

# ఎస్‌బిఐటీలో ప్రేషర్స్‌డే వేడుకలు

ఖమ్మం విద్యావిభాగం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :



ఖమ్మం ఎస్‌బిఐటీ ఇంజనీరింగ్ కళాశాల ఈసీఈ, ఈఈఈ, విద్యార్థుల ప్రెషర్స్ డే వేడుకలు మంగళవారం వేడుకగా జరిగాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ హాజరై జ్యోతిప్రజ్వలన గావించి ప్రారంబించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... కళాశాలలో విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించేలా పలు రకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహానగరాలకు దీటుగా విద్యార్థులు అభివృద్దే లక్ష్యంగా తమ కళాశాలలో బోధన సాగుతుందని దీనికి కళాశాలలో విద్యార్థుల సంఖ్యే నిదర్శనమన్నారు. వారు ప్లెస్‌మెంట్‌లు సాధించేందుకు పలు బహుళజాతి కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా ఇటీవల ఎలక్ట్రానిక్స్ విద్యార్థులకు సంబందించిన కంపెనీలలో ఎంపికైన విద్యార్థులకు ఉద్యోగంగా గ్యారంటి ఉంటుందన్నారు. అదే విధంగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు వచ్చేందుకు యాజమాన్యం పలు రకాల చర్యలు తీసుకుంటుందని వివరించారు. దీనితో పాటు జెఎన్‌టీయు కొత్తగా బీటెక్‌తో పాటు బీబీఎ కోర్స్ ను అభ్యసించేందుకు అనుమతి ఇచ్చిందని తెలిపారు. విద్యార్థులు దీనిని దృష్టిలో పెట్టుకొని మరింత ఉన్నత స్థానానికి ఎదిగేందుకు ఉపయోగించుకోవాలన్నారు. విద్యార్థులు మొదటి సంవత్సరం నుండే లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాని సాధనకు పట్టుదలతో కృషి చేయాలని సూచించారు. కళాశాలలో మంచి స్నేహితులను ఎంచుకొని అభివృద్ధి చెందాలన్నారు. తద్వారా తల్లిదండ్రుల కొరికను నెరవేర్చేలా సమాజంలో ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి ధాత్రీ, ప్రిన్సిపాల్ డా॥ జి రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ గంధం శ్రీనివాసరావు, ఎకాడమిక్ డైరెక్టర్లు డా॥ ఏవివి శివప్రాసద్, జి ప్రవీణ్‌కుమార్, జి సుభాష్‌చందర్, డా॥ జే రవీంద్రబాబు, హెచ్‌వోడిలు డా॥ అమిత్‌బిందాజ్, డా॥ టి చరణ్‌సింగ్, పి నాగలక్ష్మి పాల్గొన్నారు.




## కట్టెకోల చిన నర్సయ్యకు మాతృభాష సేవా శిరోమణి అవార్డు

### ఘనంగా సత్కరించిన ఏపీ ప్రభుత్వం

### శాలువా కప్పి అవార్డు అందజేసిన మంత్రి బొత్స

### అభినందించిన అధికార భాష, ఎడిటర్స్ అసోసియేషన్

ఖమ్మం కార్పొరేషన్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :



ప్రముఖ కవి, రచయిత, సీనియర్ జర్నలిస్ట్ కట్టెకోల చిన నరసయ్యకు విజయవాడలో ఘన సత్కారం లభించింది. ఏపీ అధికార భాషా సంఘం, ఏపీ ఎడిటర్స్ అసోసియేషన్‌లు సంయుక్తంగా మంగళవారం విజయవాడ గవరన్నర్‌పేటలోని పార్క్ ఐరిస్ ప్రైమ్ హోటల్‌లో అంతర్జాతీయ భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. అందులో భాగంగా దేశంలోని మరాఠీ, పంజాబీ, ఒడియా, తమిళ, మలయాళ, ఉర్దూ, లంబాడీ, సంస్కృతం, హిందీ, గుజరాతి, అస్సామీ, కొంకని, తెలుగు, ఆంగ్లం తదితర మాతృభాషలలో విశేషమైన సేవలందిస్తున్న సాహితీవేత్తలను, ప్రముఖులను మాతృభాష సేవా శిరోమణి అవార్డులతో సత్కరించింది. ఈ అవార్డుకు ఎంపికైన ఖమ్మంకు చెందిన కట్టెకోల చిన నరసయ్యను ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ఎపీ అధికార భాషా సంఘం అధ్యక్షులు పి విజయబాబు, ఏపీ ఎడిటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వివి కృష్ణంరాజులు మాతృభాష సేవా శిరోమణి అవార్డును, ప్రశంసా పత్రాన్ని అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలుగు సాహిత్యంలో కట్టెకోల కృషిని అభినందించి ప్రశంసించారు.

## త్రివేణిలో వేడుకగా మాతృభాషా దినోత్సవ సంబురాలు

ఖమ్మం విద్యావిభాగం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :



అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం త్రివేణి పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ డా॥ గొల్లపూడి వీరేంద్ర చౌదరి లు పాల్గొని ప్రపంచంలో ఎన్ని భాషలు ఉన్న ఎవరి మాతృభాష వారికి చాలా గొప్పదని, ఇతర భాషలు నేర్చుకోవడానికి మాతృభాషలో ప్రావీణ్యం చాలా అవసరమని, మాతృభాష తెలియని వారికి ఇతర భాషలను నేర్చుకోవడం చాలా కష్టమన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.... మాతృభాషను మర్చిపోరాదని ఇతర భాషలు ఎన్ని నేర్చుకున్నా మాతృభాష స్థానం ఎప్పుడూ గొప్పదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, త్రివేణి పాఠశాలల సీఆర్‌వో కాట్రగడ్డ మురళీకృష్ణ, పాఠశాల సిబ్బంది విద్యార్ధినీ విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వజ్ఞలో మాతృభాషా దినోత్సవం

ఖమ్మం విద్యావిభాగం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :

నగరంలోని వీడీయోస్ కాలనీ సర్వజ్ఞ పాఠశాలలో మంగళవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాఠశాల నిర్దేశకులు నీలిమా నాగేంద్రకుమార్ మాట్లాడుతూ.... ప్రపంచంలోని అందరికీ అమ్మభాష ఎంతో కమ్మనైనదని, ఈ విషయాన్ని గుర్తించే ప్రతి ఏడు ఫిబ్రవరి 21ని ప్రపంచ వ్యాప్తంగా మాతృభాషా దినోత్సవంగా జరుపుకుంటారన్నారు. వెయ్యి సంవత్సరాల పై బడిన ప్రాచీన మృదు మధురమైన భాష తెలుగు అన్నారు. అమృతతుల్యమైన ఆ భాషను విశ్వవ్యాప్తం చేసేందుకు తెలుగు వారందరు కృషి చేయాలన్నారు. ఏ భాషలోనూ లేని నుడికారాలు, పద ప్రయోగాలు, అవధానాలూ తెలుగు భాషకే స్వంతమన్నారు. అందుకే విదేశీయులు కూడా ఈ భాషను ఇటాలియన్ ఆఫ్ ది ఈస్టగదాను, శ్రీ కృష్ణదేవరాయులు వంటి చక్రవర్తులు దేశ భాషలందు తెలుగులెస్స అని ఘనంగా కొనియాడారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయురాలు బి ఉమారాణి, ఉపాద్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్దిని విద్యార్థులు పాల్గొన్నారు.



## జాన్సన్ కిడ్స్‌లో ఘనంగా స్టూడెంట్ ఆర్ట్ షో

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న మేయర్ నీరజ

ఖమ్మం, ప్రభాతవార్త

ఖమ్మం నగరంలోని జాన్సన్ కిడ్స్ పాఠశాలలో మంగళవారం స్టూడెంట్ ఆర్ట్ షో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తాము తయారు చేసిన చిత్రాలు, పరికరాలతో పాఠశాలను అందంగా అలంకరించారు. ముందుగా ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ రిబ్బన్ కట్ చేసిన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఇటు వంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యా ర్థుల్లో సృజనాత్మకతతో పాటు సమాజిక పరిజ్ఞానం పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యాన్ని ఆమె అభినందించారు. బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షులు పగడాల నాగరాజు, 53వ డివిజన్ కార్పొరేటర్ శ్రీవిద్య మాట్లాడుతూ.. విద్యా ర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం విద్యార్థుల ప్రదర్శనల గురించి విద్యార్థులు, ఉపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసు కున్నారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. ముఖ్యఅతిథులకు కృతజ్ఞ తలు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల మానసిక ఎదుగుదలకు తోడ్పతాయని అన్నారు. విద్యార్థుల్లో సృజ నాత్మక పెంపొందించే కార్య క్రమాలు నిర్వహించడంలో జాన్సన్ కిడ్స్ పాఠశాల ముందుం టుందన్నారు. ఈ కార్య క్రమానికి సహకరించిన ఉపాధ్యాయులు, విదా ్యర్థులు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉపా ధ్యాయురాలు జ్యోతి కార్య క్రమాన్ని పర్యవేక్షించారు.


















# పలు బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన రేగా

అశ్వాపురం,ఫిబ్రవరి21,ప్రభాతవార్త.

మండలంలో పలు బిటి రోడ్డు నిర్మాణపనులకు మంగళవారం ప్రభుత్వవిప్,పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు శంకుస్థాపనలు చేశారు.2కోట్ల రూపాయలతో రామచంద్రాపురం నుండి ఇరవెండి ఆర్ అండ్ బి రహదారివరకు బిటి రోడ్డు నిర్మాణం,కోటీ నలభై లక్షలతో గొల్లగూడెం నుండి సర్వాయిపాడు బంజర వరకు బిటిరోడ్డు నిర్మాణం,6.67కోట్ల అంచనాతో ఎలకలగూడెం నుండి వేములూరు,మనుబోతులగూడెం వరకు బిటిరోడ్డు నిర్మాణం,2కోట్ల అంచనాతో తురుములగూడెం నుండి గొందిగూడెం రైల్వేస్టేషన్ బిటి రోడ్డు నిర్మాణం,కోటి రూపాయల అంచనాతో సంద్రలబోడు నుండి బండ్లసిరిగుట్ల వెంకటేశ్వరస్వామి ఆలయంవరకు బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా రేగా మాట్లాడుతూ



రాష్ట్రప్రభుత్వం పల్లెల అభివృద్ధికి,మౌలిక వసతులకు అనేక నిధులు కేటాయిస్తోందని,రానున్న రోజులలో పల్లెల రూపురేఖలు మారనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కోడి అమరేందర్,ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి,జెడ్పీటీసీ సూదిరెడ్డి సులక్షణ,వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,ఎంపీటీసీలు గాదె జయ,తాటి పూజిత,ఏనిక రవి,కొమరం చిట్టెమ్మ,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## పేదింటి ఆడపడుచులకు వరం కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకాలు

అశ్వాపురం,ఫిబ్రవరి21,ప్రభాతవార్త.



రాష్ట్రంలో కేసీఆర్ అమలుచేస్తున్న కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడపడుచులకు వరం లాంటివని ప్రభుత్వవిప్,పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావు అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని రైతువేదికలో 50మంది లబ్దిదారులక్కు కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమపథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. అశ్వాపురం సర్పంచ్, ఉపసర్పంచ్‌లు బానోత్ శారద,చందూలాల్,జెడ్పీటీసీ సూదిరెడ్డి సులక్షణ, వైస్ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కోడి అమరేందర్, సర్పంచులు మర్రి మల్లారెడ్డి,సున్నం రాంబాబు,కోడి కృష్ణవేణి, కాక అశోక్,ఎంపీటీసీలు గాదె జయ,ఏనిక రవి,బీఆర్ఎస్ పార్టీ నాయ కులు, తహశీల్దార్ ఎం.ఎ రాజు,డిప్యూటీ తహశీల్దార్ మణిధర్, ఎంపీడీఓ వరప్రసాద్,ఎంపీఓ శ్రీనివాస్,ఆర్ఐ నాగమణి, పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన చందా సంతోష్

కరకగూడెం,ప్రభాతవార్త:



కాంగ్రెస్‌పార్టీ టీపీసీసీ సభ్యులు చందా సంతోష్ కుమార్ మంగళవారం కరకగూడెం మండలంలోని పలు కుటుంబాలను పరామర్శించి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాదె సతీష్,సట్ల మత్తయ్య కుటుంబాలకు ఒక్కరికి 25 కేజీల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల అద్యక్షులు సయ్యిద్ ఇక్బాల్‌హుస్సేన్,నాగబండి వెంకటేశ్వర్లు,చందా వెంకటరత్తమ్మ,షేక్ రఫి తధితరులు పాల్గొన్నారు.

## మణుగూరు పీహెచ్‌సీని పరిశీలించిన ఎంసీహెచ్ పీవో డాక్టర్ చైతన్య

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 21:



మణుగూరు పీహెచ్‌సీని మంగళ వారం మదర్ అండ్ చిల్డ్రన్ హెల్త్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చైతన్య సందర్శిం చి పరిశీలిం చారు. తొలుత ఆయన పీహెచ్‌సీలోని అన్ని రికార్డులతోపాటు న్యూట్రియన్స్ కిట్స్ షో రూం తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రక్త హీనత నుండి కాపాడేందుకు ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన పథకం న్యూట్రియన్స్ కిట్స్ అన్నారు. ఆసుపత్రుల్లో సాధరణ కాన్పు కావాలని, కాన్పు అయిన తల్లీ బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. డీఐవో డాక్టర్ బాలాజీ నాయక్, డాక్టర్ శివకుమార్, సీహెచ్‌వో నాగభూషణం, మణుగూరు, జానంపేట, కరకగూడెం, పినపాక వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగులకు పీఆర్సీ ప్రకటించాలి

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 21:



విద్యుత్ సంస్థలో పని చేస్తున్న ఉద్యోగులకు పీఆర్సీ వెంటనే ప్రకటించాలని తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మణుగూరు బీటీపీఎస్‌లో జరిగిన సమావేశంలో జేఏసీ నాయకులు వి ప్రసాద్, రవిప్రసాద్, రవితేజలు మాట్లాడుతూ యాజమాన్యం నిర్లక్ష్య వైఖరికి నిరసనగా దశల వారి ఆందోళనలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వచ్చే నెల 24వరకు ఆందోళన కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. ఈ నెల 24 నుండి 28 తేదీ వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతామన్నారు. అనంతరం బీటీపీఎస్ చీఫ్ ఇంజనీయర్ బి.బిచ్చన్నకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు రాజబాబు, హేమ్లానాయక్, వీరస్వామి, శ్రావన్‌కుమార్, నరేష్, సాయి, సత్యనారాయణ, అనిల్, శివ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ట్రాక్టర్లు ఆపి కమిషన్ల కోసం బెధిరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**-సీపీఐ రాంకకార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యచారి**

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 21:

కొందరు రైతులు ప్రాజెక్టుల కింద పంట భూములు, ఇళ్లు కోల్పోయి వ్యవసాయ పనులు లేక వారి జీవనోపాధి కోసం ఇళ్లు నిర్మించుకునేవాళ్లకు ఇసుక తీసుకెళ్తుంటే కొంత మంది దళారులు కమీషన్ల కోసం బెధిరిస్తున్నారని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యచారి అన్నారు. ఆయన మంగళవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. జీవనోపాధి కల్పించుకునే క్రమంలో రైతులు ట్రాక్టర్లలో ఇసుకు తీసుకువస్తుంటే కొంత మంది దళారులు ఆపి కమీషన్లు వసూళ్లు చేస్తున్నారని, కమీషన్లు ఇవ్వకుంటే పోలీసు, రెవెన్యూ అధికారులకు ఫోన్ చేసి ట్రాక్టర్లను పట్టిస్తున్నారన్నారు. భూములు కోల్పోయిన రైతుల ట్రాక్టర్లను పట్టుకుని ఇబ్బందులకు గురి చేయరాదని అధికారులను కోరుతున్నామన్నారు. అన్ని గ్రామాల్లో సీపీఐ పార్టీ బూత్ కమిటీలు వేయాలన్నారు. ఈ నెల 20న మణుగూరులో జరిగిన జనరల్ బాడీ సమావేశాన్ని విజయవంతం చేసిన సీపీఐ శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు. నున్నా లక్ష్మీకుమారి, సరెడ్డిపుల్లారెడ్డి, సొందె కుటుంబరావు, జంగం మోహన్‌రావు, మంగి వీరయ్య, సర్వర్, వెంకటేశ్వర్లు, నరేష్ పాల్గొన్నారు.



## యువజన కాంగ్రెస్ నాయకులు పవన్‌పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**-కాంగ్రెస్ పార్టీ పినపాక నియోజకవర్గ కో ఆర్డినేటర్ కె.నాగేశ్వరరావు**

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 21:



ఇటీవల హన్మంకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు తోట పవన్‌కుమార్‌పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పినపాక నియోజకవర్గ కో ఆర్డినేటర్ కాటబోయిన నాగేశ్వరరావు అన్నారు. ఆయన మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అధికార పార్టీ నాయకులు పవన్‌కుమార్‌పై దాడి చేయించారని అన్నారు. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేస్తున్న హాత్ సే హాత్ యాత్రకి, కాంగ్రెస్ పార్టీకి ఆదరణ చూసి ఓర్వలేక ఇలాంటి దాడులకు తెగబడుతున్నారని అన్నారు. ఎవరు ఎన్ని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఖాయమన్నారు. వెంటనే దాడి చేసిన వారిపైన, చేయించిన వారిపై విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, నియోజకవర్గ వర్కింగ్ ప్రసిడెంట్ బీరం సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు కొర్స ఆనంద్, కొత్తపల్లి సత్యనారాయణ, షేక్ లతీఫ్, శివ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## 22,23 తేదీలలో కళారవళి సంబురాలు

చర్ల, ప్రభాతవార్త :

కళారవళి 26వ వార్షికోత్సవం సందర్భంగా శోభాకృత్ నామ సంవత్సరం మార్చి 22,23 తేదీలలో ఉగాది సంబురాలు నిర్వహించనున్నట్లు చర్ల కళారవళి కమిటీ అధ్యక్షుడు నీలినందు తెలిపారు. చర్ల కళారవళి కమిటీ ముఖ్యకార్యకర్తల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నీలి నందు మాట్లాడుతూ .. ఈ సంబురాలలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు, స్థానిక విద్యార్థిని, విద్యార్థులచే నృత్య ప్రదర్శనలు, సంగీత విభావరి కార్యక్రమాలు నిర్వహించబడతాయని వివరించారు. కావున ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా మండల ప్రజలను కోరారు.

## విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

భద్రాచలం, ప్రభాతవార్త :

కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ భద్రాచలం మహిళా సభ్యులు నిర్వహించుకునే కిట్టి పార్టీ ద్వారా సేకరించిన నగదు నుండి రూ.12వేల విలువైన 40 దుప్పట్లను మంగళవారం సరస్వతి శిశు మందిర్ విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో శిశుమందర్ నిర్వాహకులు, కెమిస్ట్ మహిళా సభ్యులు పాల్గొన్నారు.

# మూడో రోజు పట్టణంలో పర్యటించిన ఎమ్మెల్యే





**ఇల్లెందు, ప్రభాతవార్త :**
ఇల్లెందు మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులో ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ మంగళవారం పర్యటించారు. రెండు రోజుల పాటు ఎనిమిది వార్డుల్లో పర్యటించిన ఎమ్మెల్యే, మంగళవారం 9,10,11,12,13 వార్డుల్లో విస్తృతంగా పర్యటించారు. మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకు ఎమ్మెల్యే రంగంలోకి దిగారు. వార్డుల్లో నెలకొన్న సమస్యలను ఆయా వార్డు ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని రావడంతో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. 11వ వార్డులో ఎన్నో ఏళ్లుగా పాసీ కుటుంబాలకు సంబంధించిన స్మశాన వాటిక, స్నాన ఘట్ట నిర్మాణానికి వెంటనే నిర్మాణ దిశగా నిధులు మంజూరి చేస్తామని హామీ ఇచ్చారు. వార్డులో నెలకొన్న డ్రైనేజీ, రోడ్డు, కల్వర్టుల నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. అన్ని వార్డుల్లో నెలకొన్న సమస్యల్ని తెలుసుకునేందుకే స్వయంగా వార్డుల పర్యటనకు పూనుకున్నట్లు వెల్లడించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, ఎమ్మెల్యే వెంట మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వైస్ ఛైర్మన్ సయ్యద్ జానీపాషా, నెమలి ధనలక్ష్మి, కమీషనర్ అంకుషావలి, డీఈ రచ్చ రామకృష్ణ, ఆయా వార్డుల కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. మిగతా వార్డుల పర్యటనను రెండు రోజులపాటు తాత్కాలికంగా వాయిదా వేసినట్లు సమాచారం.

# సింగరేణి పాఠశాల విద్యార్థుల్ని అభినందించిన జీఎం



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
సింగరేణి పాఠశాలలు కంపెనీ స్థాయి అథ్లెటిక్స్ పోటీలు మణుగూరు ఏరియాలోని భద్రాద్రి స్టేడియంలో నిర్వహించారు. ఈ క్రీడాపోటీల్లో ఇల్లెందు ఏరియాలోని సింగరేణి పాఠశాల విద్యార్థులు పాల్గన్నారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులను ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు అభినందిస్తు అన్ని పాఠశాలల కన్నా మెరుగైన ప్రతిభను కనబరిచి మొత్తం 16 బహుమతులను సాధించి ఓవరాల్ ఛాంపియన్ షిప్‌ను, బాలికల ఇండివిడ్యువల్ ఛాంపియన్ షిప్‌ను సాధించారని, విద్యార్థులు చదువుకే పరిమితం కాకుండా క్రీడల్లోనూ రాణించాలని తద్వారా శారీరక దృడత్వంతో పాటు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని పోటీతత్వంతో మనకు తెలిసిన విద్యను పదును పెట్టినప్పుడు ప్రతిభ బయటకు వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ కె.సాయిస్వరూప్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిప్పర్తి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు బి.శ్రీనివాస్, వీరభద్రయ్య, మేరి, నరసమ్మ, విష్ణుప్రియ పాల్గొన్నారు.

## పుల్లయ్య బంజర్‌లో ఆరోగ్య శిబిరం



**కల్లూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**
మండల పరిధిలోని పుల్లయ్య బంజర్ గ్రామంలో కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని సుమారు 60 మందికి బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. బీపీ, షుగర్ ఉన్న వారు క్రమం తప్పకుండా మందులు వాడాలని, మందులను ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. ఆహార నియమాలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బీరవల్లి రఘు, జట్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, కల్లూరు వైద్యాధికారి డాక్టర్ నవ్యకాంత్, స్థానిక సర్పంచ్, ఎంపిటిసి, సీహెచ్ఓ రేవతి, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు వాసికి గౌరవ డాక్టరేట్ ప్రధానం

**కల్లూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**



పట్టణంలోని అంబేద్కర్ నగర్‌కు చెందిన డాక్టర్ దామాల దయాకర్ సతీమణి సుజాతకు గౌరవ డాక్టరేట్ లభించింది. ఆమె మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ ఒప్పంద అధ్యాపకురాలిగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ప్రొఫెసర్ డాక్టర్ హరి ఓం పర్యవేక్షణలో ఆమె భారతదేశంలోని కంపెనీల విలువ పెంచడంలో కార్పోరేట్ గవర్నెన్స్ యొక్క పాత్ర అనే అంశంపై పరిశోధనాత్మక గ్రంథం సమర్పించారు. దీంతో జార్ఖండ్ రాష్ట్రంలోని రాధా గోవింద్ విశ్వవిద్యాలయం నుంచి పూరేటి సుజాతకు డాక్టరేట్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎఎల్ఎన్ శాస్త్రి, అధ్యాపకులు ఆమెను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు.

## బహుజన ఎమ్మెల్యేలకు అంత్యక్రియల్లోనూ అవమానమేనా?

**-కేవీ.రమణ బిఎస్పీ నాయకులు**

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**
మండల కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం నిర్వహించారు. బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి కేవి.రమణ మాట్లాడుతూ.. వరుసగా ఐదుసార్లు అసెంబ్లీకి ప్రతినిధ్యం వహించిన హైదరాబాద్ కంటోన్మెంట్ సిట్టింగ్ ఎమ్మెల్యే జ్ఞాని సాయన్న ఆదివారం అనారోగ్య కారణాలతో పరమపదించారని వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు. అత్యంత ప్రజాదరణ కలిగిన బహుజన ఎమ్మెల్యే జ్ఞాని సాయన్నకు గౌరవంగా జరగాల్సిన అంత్యక్రియల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వివక్షత ప్రదర్శించిందని దుయ్యబట్టారు. గతంలో ఎందరో సినీ ప్రముఖులు, ఇతర రాష్ట్రాల ప్రముఖులు అంత్యక్రియలను అధికార లాంచనాలతో నిర్వహించిన బారాస ప్రభుత్వం నేడు అధికార పార్టీ, సహచర ఎమ్మెల్యే అంత్యక్రియలను సదాసీదాగా నిర్వహించడంలో సామాన్యులకు సైతం కేసీఆర్ ఆంతర్యం అర్థమయిందని, కేవలం బహుజ ఎమ్మెల్యే కాబట్టే అధికార లాంచనాలతో అంత్యక్రియలను నిర్వహించలేదు. ఇది సిగ్గుచేటు అని విమర్శించారు. తెలంగాణలో బహుజనలకు పెద్దపీట వేస్తున్నామని దళిత సంక్షేమానికి కట్టుబడి ఉన్నామంటూ గొప్పలు పోయే కేసీఆర్ ప్రభుత్వం ఈ సంఘటనతో మరో మారు ఆయన ద్వంద వైఖరి బయటపడిందని, ఈ విషయాన్ని బహుజన నాయకులు, ప్రజలందరూ గమనించాలని తెలియ జేశారు. బారాస పార్టీలో ఎమ్మెల్యేలు, నాయకులు తమ ఆత్మగౌరవాన్ని చంపుకుంటూ కాలం గడపొద్దని మన ఆత్మగౌరవానికి, మన భవిష్యత్తు తరాల ఆత్మగౌరవానిక, భవిష్యత్తుకు బంగారు బాటుల వేసే భరోసానిచ్చే బహుజన నాయకుడు డాక్టర్ ప్రవీణ్‌కుమార్ నాయకత్వంలో బహుజన్ సమాజ్ పార్టీలో అందరం కలిసి పని చేయవలసిన సమయం అసన్నమైందని విన్నవించారు. గతంలో జరిగిన అనేక సమావేశాల వేదికలపై బహిరంగంగానే దళిత ఎమ్మెల్యేలు అవమానించిన సంఘటనలు అనేకం. మొదటి నుంచి కేసీఆర్ దళిత వ్యతిరేకని, దీనిని కప్పిపుచ్చుకునేందుకు నానా తంటాలు పడుతున్నారని, ఎద్దేవ చేశారు. సందర్బం వచ్చినప్పుడల్లా దళితులపై తన నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తూనే ఉన్నారని, దళిత బంధు వంటి పథకాలతో దళితుల్ని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతున్నామని గొప్పలు చెబుతూ బడ్జెట్ లెక్కలు మాత్రం కాగితాలకేపరిమితంచేస్తున్నారని, గతవార్షికబడ్జెట్‌లో దళితబంధుకి రూ.17000 కోటులన కేటాయించి అందులో కేవలం రూ.4022 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని, మిగిలిన సొమ్ము ఈ సంవత్సరం కేటాయించిన బడ్జెట్‌తో కలిపి దళిత బందు పథకానికి నిధులు పూర్తిగా ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గాడిద ధామోదరరావు, కేసుపాక సాధన, శ్రీనివాసులు, లక్ష్మయ్య పాల్గొన్నారు.




## అభివృద్ధి ప్రణాళికపై గ్రామసభ



**టేకులపల్లి, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని టేకులపల్లి గ్రామపంచాయతీలో 2022-2023 అభివృద్ధి ప్రణాళిక తయారు చేయుటకు మంగళవారం గ్రామ సభ స్థానిక సర్పంచ్ బోడ సరిత అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు భానుచందర్, కవిత, మండల ఏఈవో విశాల, టీఏ బి. చంద్రమౌళి, అంగన్‌వాడీ టీచర్లు సుభద్ర, పంచాయతీ కార్యదర్శి యల్ కిరణ్, ఉపాధ్యాయులు లక్ష్మణ్, బిచ్చు, ధారవత్ సురేష్, సునీల్, నదీమ్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం



**టేకులపల్లి, ప్రభావార్త:**
మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు తల్లి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఆనంతరం పాఠశాల ప్రాధానోపాధ్యాయులు బానోత్ లక్ష్మా మాట్లాడారు. తెలుగు భాషను కాపాడుకోవడం మనఅందరి కర్తవ్యం అని అన్నారు. మనిషి జీవితంలో మొదట నేర్చుకునే భాష మాతృభాష, తల్లి ఒడే బిడ్డకు తొలి బడి అప్రయత్నంగా వచ్చే భాషే అమ్మమాటే మాతృభాష అని అన్నారు. ఇంగ్లీష్ మోజులో పడి మన మాతృభ్రాషను నిర్లక్ష్యం చేయకూడదని, సుసంపన్నమైన మన భాష సాహిత్య సౌందర్యాన్ని అవగాహన చేసుకొని మన భాష సంస్కృతిన కాపాడుకొని భావితరాల వారికి అందించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భాస్కర్‌రావు, రవీందర్, పద్మ, భద్రమ్మ, సుజాత, రమాదేవి పాల్గొన్నారు.

## కొమరారంలో కొనసాగుతున్న దీక్షలు



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
కొమరారాన్ని మండలంగా, ఇల్లెందును రెవిన్యూ డివిజన్‌గా ప్రకటించాలని కోరుతూ కొమరారంలో చేపట్టిన రిలే నిరాహారదీక్షలు మంగళవారం కూడా కొనసాగాయి. దీక్షలో కొమరారం లెనిన్‌నగర్‌కు చెందిన కాంపాటి మైసమ్మ, కాంపాటి కృష్ణవేణి, చొప్పదండి సుగుణ, చొప్పదండి వెంకటమ్మ, కాంపాటి సంధ్య, కాంపాటి మంజుల, పొడపంగి స్వరూప, కాంపాటి శాంత, కాంపాటి వెంకటమ్మ, అల్లి మల్లమ్మ, కుమ్మరి శాంత, కాంపాటి కౌసల్యలు దీక్షలో కూర్చున్నారు. దీక్షా కార్యక్రమాన్ని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా మండల కార్యదర్శి పూనెం కుమార్, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు అజ్మీర బిచ్చ, పీవోడబ్ల్యూ జిల్లా నాయకురాలు వై.సావిత్రి, కోరం ముత్తమ్మ, శ్రీరామ్, కోటన్నలు ప్రారంభించి మాట్లాడారు. కొమరారాన్ని మండలంగా ఏర్పాటు చేయడానికి కావలసిన వసతులు ఉన్నప్పటికీ పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు తమ హక్కులను సాధించుకోవడానికి పోరాటం తప్ప మరో మార్గం లేదని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఈ రిలే దీక్షలో పాల్గొనడం హర్షనీయమన్నారు. కొమరారం మహిళ అత్యంత చైతన్యంతో రిలే నిరాహార దీక్ష పాల్గొంటున్నారని కొనియాడారు.

# సిసి రోడ్లకు ఎమ్మెల్యే మెచ్చా శంకుస్థాపన



యం.పి.పి రామారావు పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

*అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త*

మండల కేంద్రంలో సుమారు 45 లక్షల రూపాయల నిధులతో మంజూరయిన సిసి రోడ్లకు స్థానికశాసన సభ్యులు మెచ్చా నాగేశ్వరరావు మంగళవారం శ ంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రంగాలలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయటమే తన లక్ష్యమని, అందులో భాగంగానే ఎన్నడూ లేనివిధంగా నియోజకవర్గంలో సుమారు 35 కోట్ల రూపాయలు సిసి రోడ్ల నిర్మాణం కోసం మంజూరు చేయించటం జరిగిందని, మేజర్ పంచాయతీ అయిన అన్నపురెడ్డిపల్లిలో ఇప్పటి వరకు సిసి రోడ్ల కొరకు 75 లక్షలు మంజూరయ్యాయన్నారు. అభివృద్ధి చేసే బి.ఆర్.యస్ వైపేప్రజలు ఉన్నారని, అన్ని వర్గాల అభివృద్ధితో పాటు ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉన్న జర్నలిస్టులకుకూడా ఇళ్ళ స్థలాలు మంజూరు చేయించటం జరుగుతుందని తెలియజేశారు. అనంతరం పలువురు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను ప ంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బి.ఆర్.యస్అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్, సర్పంచ్ పద్మ, తహాశీల్దార్ భద్రకాళి, యం.పి.డి.ఓ రేవతి, యం.పి.పి లలిత, జడ్పీటిసి లాలమ్మ, వైస్




## మమత పంచు భాష మాతృభాష



*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:*

మమత పంచు భాష మన మాతృభాష అని స్థానిక సాహితీ వేత్త డాక్టర్ సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు పేర్కొన్నారు. అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని పేట కాంప్లెక్స్ పరిధిలోని బిసి కాలనీలో గల పాఠశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం బేబీపద్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పుట్టుకతో తల్లి నేర్పే మాటలే మాతృభాష అని అన్నారు. మాతృభాషలో పట్టు సాధిస్తే ఏ భాషనైనా తేలికగా నేర్చుకోవచ్చునన్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో ఆంగ్ల మాద్యమంలో చదువుతున్నప్పటికి మాతృభాషను ఎప్పటికి మర్చిపోరాదని, ఏ భాషలోలేని మాధుర్యం గొప్పతనం తెలుగు భాషకు ఉందని అన్నారు. మన భాషను పరిరక్షించుకోవడం మన బాధ్యత అని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు భాషా పాటవ పోటీలు నిర్వహించారు. అదే విధంగా వృక్ష శతకంలోని పద్యాలను విద్యార్థులు సామూహికంగా ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కట్టా మధు, బి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ భవనం మంజూరుకు జిల్లా అధికారిణికి వినతి

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని ఊట్లపల్లి గ్రామ పంచాయతీలో అంగన్‌వాడీ భవనం మంజూరి చేయాలని కోరుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళ, శిశు సంక్షేమ శాఖ అధికారిణికి ఊట్లపల్లి సర్పంచ్ సాధు జ్యోత్స్నబాయి వినతిపత్రం అందజేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆమె కార్యాలయంలో కలుసుకొని సమస్యను వివరించారు. గ్రామంలో అంగన్‌వాడీ భవనం శిధిలావస్థలో ఉన్న నేపధ్యంలో 30రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అధికారుల ఆదేశాల మేరకు కూల్చివేయడం జరిగిందని అన్నారు. ఆ రోజు నుండి అంగన్‌వాడీ కార్యకలాపాలు అద్దె భవనంలోనే నడుపుతూ వస్తున్నట్లు తెలిపారు. కావున 10 మంది గర్బవతులు, 30 మంది పిల్లలు గల ఈ కేంద్రంకు నూతన అంగన్‌వాడీ భవనం మంజూరి చేయాలని కోరారు.

## జిల్లా క్రీడాకారినిని అభినందించిన రమేష్



*దమ్మపేట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:*

ఇటీవల ఐసిసి నిర్వహించిన అండర్19 ఉమెన్స్‌టి20 వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చి ఉమెన్స్ టీం చాంపియన్‌గా నిలపడంలో కీలక ఇన్నింగ్స్ ఆడిన జిల్లా క్రీడాకారిణిని దమ్మపేటకు చెందిన హైకోర్టు న్యాయవాది పెనుబల్లి రమేష్ ప్రత్యేకంగా అభినందించారు. భద్రాద్రి జిల్లా ముద్దుబిడ్డ, దేశం గరి ్వంచదగ్గ ప్రతిభ కనబర్చిన గొంగడి త్రిషను హైదరాబాద్‌లోని వెస్ట్ మారేడుపల్లి తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ యావత్ దేశమే గర్వించదగ్గ ప్రదర్శన చేయడం చాలా అభినందనీయమని కొనియాడారు. భవిష్యత్‌లో మరెన్నో చిరస్మరణీయ ఇన్నింగ్స్‌లు ఆడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెల్లం నరేష్ తదితరులు ఉన్నారు.

## తాటిమల్లప్పగుంపులో ప్రజా గోష-బిజెపి భరోసా



*దమ్మపేట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని తాటిమల్లప్పగుంపులో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పిలుపు మేరకు ప్రజాగోష- బిజెపి భరోసా స్ట్రీట్ కార్నర్ కార్యక్రమం నిర్వహించారు. మండల అధ్యక్షులు దారా నాగేశ్వరావు అధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా నియోజకవర్గ ఇంచార్జి భూక్యా ప్రసాదరావు పాల్గొని మాట్లాడారు. దేశ ప్రదాని నరేంద్రమోడి సారథ్యంలో నేడు భారతదేశం ప్రపంచ దేశాలతో పోటీ పడుతుందని అన్నారు. కరోనా వచ్చిన నాటినుండి దేశం ఆకలితో అలమటించకూడదని రేషన్ బియ్యాం ఉచితంగా కేంద్రం అందిస్తుందని అన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం వలన ఏ వర్గానికి న్యాయం జరగలేదని అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో కాషాయ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉడతనేని విశ్వేశ్వరావు, మడివి రవి, బాలాజీ, వాసం పోలయ్య, నాగుల చందు తదితరులు పాల్గొన్నారు.

## భక్తాంజనేయ స్వామి తృతీయవార్షికోత్సవం

*దమ్మపేట రూరల్ ,ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :*



మండల పరిదిలోని గోపాలపురం గ్రామంలో వేంచేసియున్న శ్రీ భక్తాంజనేయ స్వామి వారి తృతీయవార్షికోత్స వేడుకలు ఈ నెల 23,24 తేదీలలో వైభవంగా నిర్వహించబడునట్లు ఆలయధర్మకర్తలు కంభంపాటి కుటుంబీకులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా 23 వ తేదీనుండి స్వామి వారికి పంచామృత అభిషేకములతో మొదలుకొని 24 వతూదీ సువార్చలా సమేత భక్తాంజనేయ స్వామివారి శాంతికళ్యాణము తో ముగించబడతాయని ఆలయ అర్చకులు చంద్రబొట్ల రవిచంద్ర శర్మగారి బ్రహ్మత్వములో నిర్వహించ బడతాయన్నారు. అనంతరం భక్తులకు మహాఅన్న సంతర్పణతో కార్యక్రమం ముగించబడుతుందని భక్తులు తరలిరావాలని కోరారు.

## పోడుభూములకు సర్వేజరపాలి



*దమ్మపేట రూరల్ ,ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :*

తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం అంకంపాలెంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిధులుగా జిల్లా కమిటీ సభ్యులు బైట నాగేశ్వరరావు మాట్లాడుతూ పోడుభూముల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ అధికారుల పనితీరు అపహాస్యంగా ఉందన్నారు. గ్రామాలలో సర్పంచుల, గ్రామస్థుల సమక్షంలో గ్రామసభలు పెట్టకుండానే, పెట్టినట్లుగా నకిలీ వేలిముద్రలు, సంతకాలు సేకరించి ఉన్నతస్థాయి అధికారులకు నివేధికలు అందిస్తున్నారని ఆరోపించారు. ఇట్టివిషయమై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి నిజమైన పోడుదారులకు హక్కుపత్రాలు అందించాలని, ముందుగా పోడు పట్టాలను సర్వేచేయించాలని కోరారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పెనుబల్లి నానారావు, రవికుమార్, మడకం వెంకటేష్, సున్నం తిరుపతిరావు, కూరం గోపాలరావు, కన్నయ్య, ఏకే ముక్తేశ్వరరావు, కొర్సా శ్రావణ్, నాగరాజు, ఒగ్గిల ముత్యాలరావు, కోండ్రురవికుమార్ తదితరులున్నారు.

## వ్యాసరచన,వకృత్వపోటీలు



*దమ్మపేట రూరల్ ,ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :*

మండల పరిదిలోని అంకంపాలెం ఆశ్రమగిరిజన బాలికల ఉన్నత పాఠశాలలో మాతృభాషాదినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్దులకు వ్యాసరచన, వకృత్వ పోటీలు మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోలెం వెంకటేశ్వర్లు, వార్డెన్ భవానీ లు విజేతలైన విద్యార్దులకు బహుమతులు అందించారు. విద్యార్దులకు మాతృభాష ఐనటువంటి లంబాడ, కోయ భాషలాలో వారియొక్క భావోద్వేగాలను తెలిపారు. అమ్మభాష అంటే అమ్మదగ్గర నేర్చుకునే భాష అని, తల్లి ప్రేమతో సమానంగా తాము మాట్లాడే భాషను ప్రేమించాలని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీని మరోసారి ఆదరించాలి

### నామా, మధు, రాములునాయక్

*కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 21*

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత గతంలో ఎన్నడూ జరగని విధంగా అభివృద్ధి సాధించిన ఘనత బిఆర్ఎస్ పార్టీదేనని మరోసారి పార్టీని ఆదరించాలని ఖమ్మం పార్లమెంటు సభ్యులు నామా నాగేశ్వరరావు, ఎంఎల్సి తాతా మధు, ఎంఎల్ఏ రాములు నాయక్ అన్నారు. ఉసిరికాయలపల్లి, అప్పాయిగూడెం, రొట్టమాకురేవు గ్రామాల్లో రూ. 22లక్షల వ్యయంతో నిర్మించిన రైతువేదికలను ప్రారంభించారు. రొట్టమాకురేవు వద్ద మండల పార్టీ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్ , కార్యదర్శి ఇస్లావత్ బన్సీలల్‌ల ఆధ్వర్యంలో కృతజ్ఞత సభ నిర్వహించారు. ఈ సభలో మాట్లాడుతూ మండలంలో రైతుబంధు, రైతుబీమా పథకాల ద్వారా రూ 147 కోట్లకు పైగా రైతుల ఖాతాలో జమచేసినట్లు చెప్పారు. అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. తెలంగాణ ప్రజలంతా కెసిఆర్‌కు అండగా నిలబడి మరోసారి అవకాశం కల్పించాలని కోరారు. రాష్ట్రంలో మంచినీటిని అందజేస్తున్నారన్నారు. గతంలో వేసవి కాలం వచ్చిందంటే నీటి కోసం ప్రజలు అల్లాడిపోయే వారని నేడు సాగునీటి పథకాలు పూర్తికావడంతో అందుబాటులో ఉన్నాయన్నారు. దేశంలోనే



తెలంగాణ రాష్ట్రం వరిపంటలో అగ్రగామిగా నిలిచిందన్నారు అన్నివర్గాల సంక్షేమం కోసం కళ్యాణలక్ష్మీ,షాదీముబారక్ వంటి పథకాలను అమలు చేస్తూ దేశానికే మార్గదర్శకంగా నిలిచిందన్నారు. ఎన్నికల సమయం సమీపిస్తున్న తరుణంలో మాయమాటలు చెప్పడానికి మీ ముందుకు వస్తున్నారని వారికి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. కొన్ని రాష్ట్రాల్లో బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్నా ఆయా రాష్ట్రాలో అభివృద్ధి పథకాలు అమలుచేయకపోగా తెలంగాణ రాష్ట్రానికి వచ్చి విమర్శించటం విడ్డూరంగా ఉందన్నారు. పలుసమస్యలను దృష్టికి తీసుకెళ్లగా ఎంపి లాండ్స్ నుండి రూ. 20లక్షలు మంజూరి చేస్తానని వాటి వివరాలు అందజేయాలని నామా నాగేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, ముత్యాల సత్యనారాయణ, సింగరేణి ఎంపిపి మాలోతు శకుంతల, వైస్ఎంపిపి రావూరి



శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, దారావత్ మంగీలాల్ ,మండల సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు భూక్యా రంగారావు, ఎంపిటిసిల సంఘ అధ్యక్షులు దారావత్ పాండ్యానాయక్, మండల బిసి సంఘం అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు, మైనార్టీ సంఘం ఉపాధ్యక్షులు పాషా,అడపా పుల్లారావు, అడ్డగోడ అయిలయ్య, బత్తుల శ్రీనివాసరావు, ఈసం అరుణ, నాగళ్ల సీతయ్య, బిందె రమేష్, అజ్మీర వీరన్న,డేగల ఉపేందర్,జాల సాంబ, అప్పాయిగూడెం సర్పంచ్ అజ్మీర అరుణ, బిచ్చా నాయక్, రేకులగూడెం సర్పంచ్ ఈసం అరుణ, భద్రం, నర్సింగ్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**బిఆర్ఎస్‌లో చేరికలు**

రేలకాయలపల్లి పంచాయతీ నుండి 20 కాంగ్రెస్ కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి తాతా మధుసూదన్ పార్టీలోకి ఆహ్వానించారు.

# రైతు వేదికలు ప్రారంభం

*కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 21*

సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి, అప్పాయిగూడెం, రొట్టమాకురేవు గ్రామాల్లో నిర్మాణం పూర్తి చేసుకున్న రైతువేదికలను మంగళవారం ఖమ్మం ఎంపి నామా నాగేశ్వరరావు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు , ఎంఎల్సి తాతా మధుసూధన్‌రావు, వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్‌లు మంగళవారం ప్రారంభించారు. ఉసిరికాయలపల్లి గ్రామంలో సర్పంచ్ బానోతు బన్సీలాల్ అధ్యక్షతన రైతువేదిక ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులు ముఖ్యఅతిదులకు ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో నేతలు మాట్లాడుతూ రైతు వేదికల ద్వారా వ్యవసాయానికి సంబందించి సమగ్ర సమాచారం అందించేందుకు ప్రభుత్వం రైతు వేదికల నిర్మాణం పూర్తి చేసిందన్నారు. రైతువేదికలను వ్యవసాయ సమాచారం నిమిత్తమే వినియోగించుకోవాలన్నారు. నేడు రైతుబంధు పథక ం ద్వారా జిల్లా వ్యాప్తంగా రూ. 3103 కోట్లకు పైగా రైతుల అకౌంట్లలో ప్రభుత్వం జమ చేసిందన్నారు. ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలుచేస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. అదేవిధంగా అప్పాయిగూడెం, రొట్టమాకురేవు రైతువేదికలను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎం విజయనిర్మల, వైరా డివిజన్ ఎడిఎ బాబూరావు, మండల వ్యవసాయాధికారి కర్నాటి ఉమామహేశ్వరరెడ్డి, ఎంఆర్ఎ శ్రీనివాస్, ఎంపిడిఓ చంద్రశేఖర్, ఎంపిటిసిలు మూడు జ్యోతి, దారావత్ పాండ్యానాయక్, వ్యవసాయ శాఖ ఎడిఎలు దివ్య, షాహిన్, ప్రకాశం, నరేష్, ప్రమీల బిఆర్ఎస్ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, ముత్యాల సత్యనారాయణ,



సింగరేణి ఎంపిపి మాలోతు శకుంతల, వైస్ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, దారావత్ మంగీలాల్ ,మండల సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు భూక్యా రంగారావు, ఎంపిటిసిల సంఘ అధ్యక్షులు దారావత్ పాండ్యానాయక్, మండల బిసి సంఘం అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు, మైనార్టీ సంఘం ఉపాధ్యక్షులు పాషా,అడపా పుల్లారావు, అడ్డగోడ అయిలయ్య, బత్తుల శ్రీనివాసరావు, ఈసం అరుణ, నాగళ్ల సీతయ్య, బిందె రమేష్, అజ్మీర వీరన్న,డేగల ఉపేందర్,జాల సాంబ, అప్పాయిగూడెం సర్పంచ్ అజ్మీర అరుణ, బిచ్చా నాయక్, రేకులగూడెం సర్పంచ్ ఈసం అరుణ, భద్రం, నర్సింగ్ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

### రూ. 2లక్షల బీమా చెక్ అందజేత

*కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 21*

మండలం గుంపెళ్లగూడెంకు చెందిన జర్పుల వీరన్న కుటుంబానికి రూ. 2లక్షల ఇన్సురెన్స్ చెక్‌ను ఖమ్మం ఎంపి నామా నాగేశ్వరరావు, బిఆర్ఎస్ పార్టీ జిలా అధ్యక్షులు తాతా మధుసూధన్‌రావు, వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ అందజేసారు. సింగరేణి మండలం రొట్టమాకు రేవులో జరిగిన కృతజ్ఞత సభలో ఇటీవల గుంపెళ్లగూడెంకు చెందిన జర్పుల వీరన్న విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. వీరన్న తెరాస సభ్యత్వం కలిగి ఉన్నందున పార్టీ తరపున మంజూరైన రూ.



2లక్షల చెక్‌ను బాధిత కుటుంబానికి అందజేసారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్‌పార్టీ కార్యకర్తలు అండగా నిలబడుతుందన్నారు. ప్రతి కుటుంబానికి భరోసా కల్పిస్తూ సంక్షేమ కార్యక్రమాలను అందించటంతో పాటు పార్టీకి సంబందించి పూర్తి బాధ్యత తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, ముత్యాల సత్యనారాయణ, సింగరేణి ఎంపిపి మాలోతు శకుంతల, వైస్ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, దారావత్ మంగీలాల్ ,మండల సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు భూక్యా రంగారావు, ఎంపిటిసిల సంఘ అధ్యక్షులు దారావత్ పాండ్యానాయక్, మండల బిసి సంఘం అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు, మైనార్టీ సంఘం ఉపాధ్యక్షులు పాషా,అడపా పుల్లారావు, అడ్డగోడ అయిలయ్య, బత్తుల శ్రీనివాసరావు,నర్సింగ్ శ్రీనివాసరావు,ఈసం అరుణ, నాగళ్ల సీతయ్య, బిందె రమేష్, అజ్మీర వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

## వైరా సిఐ, ఎస్సైలకు ఘన సన్మానం

**వైరా, ఫిబ్రవరి21,ప్రభాతవార్త:** స్నానాల లక్ష్మీపురంలో మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పార్కింగ్ సమస్యలు లేకుండా వారం రోజులు కష్టపడి పనిచేసిన సిఐ సురేష్, ఎస్సై వీరప్రసాద్‌లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామారావు, ఉప సర్పంచ్ మల్లు రామకృష్ణ, పొట్లపల్లి నాగేశ్వరరావు, నూతి వెంకటేశ్వరరావు, దేవాలయ కమిటీ చైర్మన్ చింతనిప్పు రాంబాబు, సభ్యులు చుండూరు రవి, మల్లు వెంగళరావు, శ్రీరామలింగేశ్వరస్వామి యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.






### వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎంపి, ఎంఎల్ఏ, ఎంఎల్సి



*కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 21*

సింగరేణి మండలం మాదారంకు చెందిన బాగం రామనర్సయ్య 27వ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఆయన స్థూపం వద్ద ఖమ్మం ఎంపి నామా నాగేశ్వరరావు, ఎంఎల్సి తాతా మధుసూధన్‌రావు, శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్‌లు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బిఆర్ఎస్‌కు చెందిన ఎంపిటిసి బాగం నాగేశ్వరావు తండ్రి రామనరసయ్య 27వ వర్ధంతి సందర్భ కార్యక్రమానికి వారు హాజరయ్యారు. అంతకు ముందు ఎంపిటిసి రూపా నాగేశ్వరరావుతోపాటు భారీ సంఖ్యలో మహిళలు ఎంపి, ఎంఎల్సిలకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, ముత్యాల సత్యనారాయణ, ఎంపిపి మాలోతు శకుంతల, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, జడ్పిటిసి వాంకుడోతు జగన్, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ దారావత్ మంగీలాల్, అడ్డగోడ అయిలయ్య,నర్సింగ్ శ్రీనివాసరావు, బత్తుల శ్రీనివాసరావు, తన్నీరు శేఖర్, బాగం వెంకట అప్పారావు, వడ్డె వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### గన్నవరంలో మాతృ భాషా దినోత్సవం



*వైరా, ఫిబ్రవరి21,ప్రభాతవార్త:*

వైరా మండలం గన్నవరం జెడ్పిహెచ్ఎస్ గన్నవరంలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు కె.సైదయ్య తెలిపారు. ఈ సందర్భంగా మన మాతృభాష కవులను స్మరించుకుంటూ మాతృభాషకు సేవ చేసిన కవులు, రచయితల చిత్రపటాలను ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మాతృభాష అభిమానం ఇంటి నుంచే మొదలు కావాలని, ప్రతి తల్లిదండ్రులు తన మాతృభాష అయిన తెలుగు భాషను ప్రోత్సహించాలని, మన మాతృభాషను రక్షించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మాతృభాష ఆవశ్యకత అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాష ఉపాధ్యాయుడు పరాంకుశం రామకృష్ణస్వామి, పాఠశాల ఉపాధ్యాయులు యోహాన్, భవాని, నాగమోహిని, సూర్యనారాయణ, నర్సింహారావు, నంబూరి నర్సింహారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

### కల్వర్టును పరిశీలించిన సిపిఎం మండల కమిటీ

*వైరా, ఫిబ్రవరి21,ప్రభాతవార్త:*



వైరా నుంచి మధిర ఆర్అండ్‌బి రోడ్డు గొల్లపూడి, పాలడుగు మధ్యలో ఇటీవల కాలంలో దెబ్బతిన్న కల్వర్టును సిపిఎం మండల కమిటీ పరిశీలించింది. ఆ రోడ్డు రిపేర్ చేయడం జరుగుతుందని, కాని ఆ రోడ్డుకు మధ్యలో కల్వర్టు ఉందని, ఆ కల్వర్టులో మధ్యలో గుంట పడిందని, ఆ గుంట స్లాబ్ వేయకుండా ఆ కల్వర్టునే మట్టితో పూడ్చేశారని, అది వర్షపు నీరు ఎక్కువ అయితే చాలా ఇబ్బంది ఇటు పొలాలు మునగడం, బ్లాక్ అయిన కాని మట్టి తొలగితే అది మళ్లీ గుంటలు పడడం ఖాయమని, అందువలన పూడ్చిన మట్టిని తొలగించి స్లాబ్ వేయాలని సిపిఎం మండల కమిటీ కోరింది. ఈ కార్యక్రమంలో తోట నాగేశ్వరరావు, బాజోజు రమణ, తూము సుధాకర్, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు వనమా చిన్న సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తక్కువ ఖర్చుతో ఆర్టిసి లాజిస్టిక్స్ ద్వారా సరుకు రవాణా

లాజిస్టిక్స్ డిప్యూటి సిటిఎం కె. భాను కిరణ్

పెనుబల్లి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

అతి తక్కువ ఖర్చుతో వేగంగా భద్రంగా మీకు అతిచేరువగా టీఎస్ ఆర్టిసి లాజిస్టిక్ ద్వారాసరుకు రవాణా చేయబడునని లాజిస్టిక్స్ డిప్యూటి సిటిఎం కె. భాను కిరణ్ అన్నారు. మంగళవారం వియం.బంర్ బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన లాజిస్టిక్ నూతన కౌంటర్‌ను సత్తుపల్లి డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మితో కలిసి ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ద్వారా



సరుకు రవాణా సుదూర ప్రాంతాలకు సైతం తక్కువ సమయంలో చేరవేయడం జరుగు తుందని తెలిపారు. ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాలలో కూడా లాజిస్టిక్ పాయింట్లు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. వియం. బంజర్ పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా వియం. బంజర్ పురవీధులలో మైకుల ద్వారా లాజిస్టిక్ కరపత్రాలు అందజేస్తూ ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ హరి వర్మ, డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఎస్‌కె. మునీర్‌పాషా, కార్గో పాయింట్ ఏజెంట్ ఆదిత్య, ఇతర డిపోల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ పాల్గొన్నారు.

# ఋణమాఫీను ఒకేసారి అమలుచేయాలి

తల్లాడ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

ప్రభుత్వం ఇచ్చిన లక్ష ఋణమాఫీను వెంటనే అమలుచేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు తాతా భాస్కర్‌రావు డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని కుర్నవల్లి ఐఓబి కార్యాలయం ముందు తెలంగాణ రైతు సంఘం మండల కమిటి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు పక్షపాతి ప్రభుత్వం అని చెబుతున్న ముఖ్యమంత్రి గత నాలుగేళ్ళ క్రితం ఎన్నికల సందర్భంగా ఇచ్చినటువంటి ఋణమాఫీ నేటి వరకు అమలుచేయలేదని అన్నారు. దీంతో రైతులు అప్పుల బారిన పడి గత్యంతరం లేక



ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. ఋణమాఫీ జరిగేంత వరకు రైతు సంఘం ఆధ్వర్యంలో పోరాటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు శీలం సత్యనారాయణరెడ్డి, శీలం ఫకీరమ్మ, అయినాల రామలింగేశ్వరరావు, ఐలూరు వెంకటకోటారెడ్డి, గంట వెంకటాచారి, ఐలూరి శివారెడ్డి, పోతురాజు వెంకటయ్య, గుర్రాల గోపాల్‌రెడ్డి, కట్టా దర్గయ్య, ఐలూరు కోటారెడ్డి, ఐలూరు చలపతిరెడ్డి, ఎక్కిరాల పుల్లయ్య, సూరంపల్లి రామారావు, అన్నెం వెంకటరెడ్డి, వనిగండ్ల వెంకటేశ్వరరావు, రావూరి రవి, చల్లా నాగేశ్వరరావు, దూళ్ళ జనార్ధన్, కొమ్మినేని ఆదినారాయణ, అయిలూరి రామిరెడ్డి, అనంతరాజు సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

# నూతనకల్లులో కంటి వెలుగు ప్రారంభం

తల్లాడ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

మండల పరిధిలోని నూతనకల్లు గ్రామంలో గ్రామ సర్పంచ్ తూము శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి వెలుగు శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జట్పిటిసి దిరిశాల ప్రమీల కంటి పరీక్షలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జట్పిటిసి దిరిశాల ప్రమీల, ఎంపిడిఓ రవీంద్రారెడ్డి, సర్పంచ్ తూము శ్రీనివాసరావు, పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ రత్నమనోహార్,



సిహెచ్‌ఓ జి. భాస్కర్, ఎంపిటిసి బానోతు మోహన్, వైరా మార్కెట్ డైరెక్టర్ నాయుడు శ్రీనివాసరావు, పంచాయితీ కార్యదర్శి షేక్



ఇజాజ్, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి మండలంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

రూ.5 కోట్ల విలువైన సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాల్స్‌కు శంకుస్థాపన

### ఎమ్మెల్యే సండ్రకు అపూర్వ స్వాగతం

సత్తుపల్లి, ఫిబ్రవరి 21 ,ప్రభాతవార్త:

సత్తుపల్లి మండలంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మంగళవారం పలు గ్రామాలలో విస్తృతంగా పర్యటించి రూ. 5 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయడం జరిగింది. మండలంలో పలు గ్రామాలలో డిఎంఎఫ్‌టి మరియు ఎన్ఆర్ఈజిఎస్ పథకం కింద 42 సీసీ రోడ్లకు రూ. 3 కోట్ల 20 లక్షలు, ఆరు ఎస్సీ కమ్యూనిటీ భవనాలకు రూ. 1 కోటి 50 లక్షలు, రేగళ్లపాడు, రామగోవిందాపురంలో నూతనంగా నిర్మించే గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలకు రూ. 1 కోటి 40 లక్షల విలువైన మరియు రేగళ్లపాడులో మన ఊరు – మన బడి కింద చేపట్టిన పాఠశాల భవనాలను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రాంరంభోత్సవాలు, మరియు శంకుస్థాపనలు చేయడం జరిగింది.



ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఈ పథకాల మండలంలో ఆయా గ్రామాలకు అవసరమైనటు వంటి పనులు మంజూరు చేయించి భూమి పూజ, ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలకు ఆయా గ్రామాలకు వెళ్లిన ఎమ్మెల్యే సం డ్ర వెంకటవీరయ్యకు మారు మూల గ్రామాలైన రేగళప్లపాడు, చంద్రాయపాలెం, రుద్రాక్షపల్లి, బాసారం, బుగ్గపాడు, రామగోవిందాపురం తదితర గ్రామాలలో గిరిజనులు, ప్రజలు మేళ తాళాలలో పూలతో అపూర్వ స్వాగతం పలికారు. ముందుగా ఎమ్మెల్యే సండ్ర రామానగరంలో రూ. 45 లతో 10 సీసీ రోడ్లు, రూ. 25 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాలు, రామగోవిందాపురంలో



రూ. 10 లక్షలతో 2 సీసీ రోడ్లు, రూ. 20 లక్షలతో గ్రామ పంచాయతీ భవనం, బేతిపల్లిలో రూ. 65 లక్షలతో 14 సీసీ రోడ్లు, రూ. 25 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్, నారాయణపురంలో రూ. 70 లక్షలతో 16 సీసీ రోడ్లు, రూ. 25 లక్షలతో ఎస్సీ కమ్యూనిటి హాల్స్, కాకర్లపల్లిలో రూ. 55 లక్షలతో సీసీ రోడ్లు, రూ. 25 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్, రుద్రాక్షిపల్లిలో రూ.10 లక్షలతో 2 సీసీ రోడ్లు, రూ. 25 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్, బుగ్గపాడులో రూ. 55 లక్షలతో 5 సీసీ రోడ్లు, రూ. 25 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్, రేగళ్లపాడులో రూ. 15 లక్షలతో 2 సీసీ రోడ్లు, రూ. 20 లక్షలతో పంచాయతీ భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే సండ్ర భూమి పూజ చేశారు. మండలంలో ముందుగా రామానగరం నుంచి మొదలైన ఈ ర్యటన రామగోవిందాపురం, బేతిపల్లి, నారాయణపురం, కాకర్లపల్లి, బాసారం, రేగళ్లపాడు మీదుగా బుగ్గపాడు వరకు ఎమ్మెల్యే సండ్ర పర్యటించారు. ప్రజలకు, కార్యకర్తలు, అభిమానులు అపూర్వ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డా హైమావతి శంకర్‌రావు, ఆత్మ చైర్మన్ ఎస్. హరికృష్ణారెడ్డి, మండల సర్పంచ్‌ల స ంఘం అద్యక్షులు మందపాటి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటీసీల సంఘం అధ్యక్షులు తుమ్మూరు కృష్ణారెడ్డి, సొసైటీ అధ్యక్షులు మందపాటి వెంకటరెడ్డి, చిలుకుర్తి కృష్ణమూర్తి, తుమ్మూరు శ్రీరామ్ ప్రసాద్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు కళావతి, పాకాలపాటి శ్రీనివాసరావు, బి. రంగారెడ్డి, కంచర్ల రమాదేవి నాగేశ్వరరావు, కారం జయేందర్‌రావు, పూసి చిలకమ్మ, బీఆర్ఎస్ నాయకులు శ్రీధర్‌రెడ్డి, బి. శివ, వనమా వాసు, మోదుగు పుల్లారావు తదితరులు ఎమ్మెల్యే సండ్రకు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.




## నీలాద్రీశ్వర మహాశివరాత్రి ఉత్సవాల ఆదాయం రూ. 27,54,516-లు

పెనుబల్లి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

మండల పరిధిలోని శ్రీ నీలాద్రీశ్వర స్వామివారి దేవస్థానంలో మహాశివరాత్రి ఉత్సవముల హుండీ లెక్కింపు జరిగింది. రూ. 10,85,776/-లు టిక్కెట్ల ద్వారా, రూ. 8,00,740/-లు వేలం పాటల ద్వారానూ రూ. 6,56,000/-లు దుకాణముల ద్వారానూ, రూ. 2 లక్షలు కళ్యాణ కట్నాల ద్వారా రూ. 12 వేలు మొత్తం కలిపి ఆదాయం రూ. 27,54,516/-లు లభించినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## ప్రభుత్వ వైద్యాధికారిగా సేవలందించాలనే తపనతో కష్టపడి సీటు సంపాదించా

తల్లాడ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



ప్రభుత్వ వైద్యాధికారిగా సేవలందించాలనే తపనతో కష్టపడి సీటు సంపాదించానని నారాయణపురం గ్రామనికి చెందిన సంగసాని ప్రియాంక వెల్లడించింది. 2022-2023 సంవత్సరానికి సంబంధించి లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకుని హైద్రాబాద్‌లోని జయసూర్య పొట్టి శ్రీరాములు మెడికల్ కాలేజిలో ర్యాంక్ రావడంతో సీటు సంపాదించడం జరిగిందని తెలిపింది. తాను 1వ తరగతి నుండి పదవ తరగతి వరకు లూర్దుమాత పాఠశాలలో, ఇంటర్ సౌత్ వెల్‌ఫేర్ అలుగునూరు కరీంనగర్ జిల్లాలో చదివి వెయ్యి మార్కులకు గాను 962 మార్కులు సాధించడం జరిగిందని కరోనాతో పాటు ఆర్థిక ఇబ్బందుల వలన చదవలేకపోయానని దీంతో లాంగ్ టర్మ్ ద్వారా తండ్రి సంగసాని శ్రీనివాసరావు చొరవతో సీటు సాధించానని ప్రియాంక తెలిపింది. భవిష్యత్తులో కష్టపడి వైద్యాధికారిగా రాణించడమే ఏకైక లక్ష్యం అని తెలిపారు.

## రానున్న ఎన్నికల్లో బిజేపి అధికారంలోకి రావడం ఖాయం

తల్లాడ, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామంలో బిజేపి స్ట్రీట్ మీటింగ్ కార్యక్రమ బిజేపి రాష్ట్ర నాయకులు కనకాల వెంకటరామయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజేపి అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. ప్రధాని నరేంద్ర మోడి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రచారం చేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆపద వెంకట రామారావు, వేముల వెంకట నారాయణ, గాదా కృష్ణారావు, తొండపు మధు, రాయల రమేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రజలు గద్దెదించాలి

**-హాథ్ సే హాథ్ జోడో యాత్రలో రాయల**

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త):* ప్రజలను వంచనకు గురి చేస్తున్న కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వాలను ప్రజలు గద్దెదించాలని టిపిసిసి సభ్యుడు రాయల నాగేశ్వరరావు పిలుపు నిచ్చారు. రాభోయే రోజులలో కాంగ్రేస్ పార్టీ అధికారం లోకి రావడం ఖాయమని ఆయన చెప్పారు. హాథ్ సే హాథ్ జోడో యాత్రను మంగళవారం ముజ్జుగూడెం గ్రామంలో టిపిసిసి సభ్యుడు రాయల నాగేశ్వరరావు ప్రారంభించారు. ముజ్జుగూడెం, అనాసాగరం, సదాశివపురం గ్రామాలలో ఆయన ఇంటింటికి, గడప గడపకు వెళ్ళి కేంద్ర బిజెపి, రాష్ట్ర బిఆర్ఎస్ ప్రభుత్వాల వైఫల్యాలను, కాంగ్రేస్ పార్టీ అధికారం లోకి వస్తే అమలు చేయనున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను, రాహుల్‌గాంధీ సందేశాన్ని వివరిస్తూ కరపత్రాలను ఆయన ప్రజలకు అందచేస్తూ ప్రచారం నిర్వహించారు. అలాగే, ముజ్జుగూడెం



నుంచి అనాసాగరం మీదుగా సదాశివపురం గ్రామం వరకు పాదయాత్ర నిర్వహించారు. అనాసాగరం గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహంకు ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. రాయల మాట్లాడుతూ గత కాంగ్రేస్ పాలనకు, ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనకు తేడా ఎలా ఉందో ప్రజలు భేరీజు వేసుకుని ఆలోచించాలని ఆయన చెప్పారు. పాలేరు నియోజకవర్గం ప్రాంతం ప్రస్తుతం సస్యశామలంగా ఉందంటే గతంలో కాంగ్రేస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ వలననేనని ఆయన చెప్పారు. కేంద్రంలోని బిజెపి ప్రధాని నరేంద్రమోడి, రాష్ట్రంలోని బిఆర్ఎస్ పార్టీ ముఖ్యమంత్రి మాయమాటలతో ప్రజలను నమ్మించి అధికారం చేపట్టారని ఆయన విమర్శించారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆయన దుయ్యబట్టారు. కే ంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను లూటీ చేస్తోన్నాయని ఆయన ఆరోపించారు. రానున్న కాలంలో ఇందిరమ్మ రాజ్యం తప్పక సిద్ధిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రేస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, కాంగ్రేస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, యువజన కాంగ్రేస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, మండల కాంగ్రేస్ నాయకులు బోయిన వేణు, వడ్డే జగన్, యడవల్లి నాగరాజు, లక్ష్మీనారాయణ, రుషికేష్, సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఆపరేషన్ థియేటర్‌ను సందర్శించిన ఎమ్మెల్యే

*అశ్వారావుపేట రూరల్, (ప్రభాతవార్త):* స్థానిక కమ్యునిటి హెల్త్ సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆపరేషన్ థియేటర్‌ను స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మంగళవారం సందర్శించారు. కాగా వైద్యశాలలో ఇటీవల ఆపరేషన్ చేసుకున్న ముగ్గురిని పరామర్శించి వారితో మాట్లాడారు. అనంతరం వారికి బ్రెడ్డు, పండ్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మెచ్చాకు ఈ సందర్భంగా మహిళలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గతంలో దాదాపు 100కిలోమీటర్‌లు వెళ్ళాల్సి వచ్చేదని ఇప్పుడు ఆ కష్టాలు తొలగిపోయాయని తమ సంతోషాన్ని



వెలిబుచ్చారు. అదే విధంగా డిసిహెచ్ఎస్ రవిబాబు మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో ఎమ్మెల్యే గ్రాంటు నుండి రూ.35లక్షలు మంజూరి చేపించి థియేటర్‌లోని పరికరాలు ఇంత త్వరగా అందుబాటులోకి వచ్చాయన్నారు.



ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, బిఆర్ఎస్ నాయకులు , వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అభివృద్ధిలో సత్తుపల్లిని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతా

**నియోజకవర్గంలో రూ.400 కోట్లతో అభివృద్ధి పథకాలు**

*సత్తుపల్లి,ఫిబ్రవరి 21, (ప్రభాతవార్త):* ,, నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చి దిద్దుతానని ఇప్పటికే ముఖ్యమంత్రి సహాయ సహకారాలతో రూ. 400 కోట్లతో విలువైన అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపట్టామని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. మండలంలో రూ. 5 కోట్లవిలువైన డిఎంఎఫ్టి మరియు ఎస్ఆర్ ఈజిఎస్ నిధులతో సీసీ రోడ్లు, ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు నారాయణపురం, బేతుపల్లి, బుగ్గపాడు, గ్రామాలలో శంకుస్థాపన చేశారు. అనంతరం సండ్ర మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో జరగనటువంటి అభివృద్ధి కార్యక్రమాలు సత్తుపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి చేసి నియోజకవర్గాన్ని రోల్ మోడల్‌గా తీర్చి దిద్దుతానని అన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి దృష్టిలో నియోజకవర్గంలో రూ. 400 కోట్ల వరకు అభివృద్ధి పనులు చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు గ్రామాలలో జరిగిన అభివృద్ధి ఏ విధంగా ఉంది, తెలంగాణ ఏర్పడిన తరువాత గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి ఏ విధంగా ఉందనేది పరిశీలన చేసుకోవాలని అన్నారు. దేశంలో ఎక్కడా లేని పథకాలైన రైతు బంధు, రైతు భీమా, కళ్యాణలక్ష్మీ, షాదీ ముభారక్, ఒంటరి మహిళ, వితంతు,వృద్ధాప్య పింఛన్లు తదితర ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని



పై పథకాలు ఏ రాజీయస్వార్ధంతో ప్రవేశ పెట్టిన పథకాలు కాదని, పేదరికమే గీటు రాయిగా ఈ పథకాలు అర్హులైన వారికి అందిస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర అన్నారు.

నన్ను మూడు దఫాలుగా గెలిపించారు : ఏ నియోజకవర్గంలోనైనా ఎమ్మెల్యేగా ఒక్కసారి గెలిపిస్తారు. లేదంటే రెండవ సారి గెలిపిస్తారు. కాని సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు నా మీద అభిమానంతో, విశ్వాసంతో మూడు సార్లుగా నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా గెలిపించారు. శక్తి వంచన లేకుండా నేను సీఎం కేసీఆర్ దగ్గరి నుంచి మీ సమస్యల పరిష్కారినికై కావాల్సిన నిధులు తీసుకొచ్చి రాష్ట్రంలోనే ఏ నియోకవర్గంలో జరగని అభివృద్ధి మీ అందరి సహాయ, సహకారాలలతో చేస్తున్నానని అన్నారు. నారాయణపురం గ్రామంలో నేను ఎమ్మెల్యే అయినప్పటి నుంచి ఇప్పటి వరకు 70 శాతం రోడ్ల పనులు పూర్తి చేశానని, మిగతావి కూడా ఈ గ్రామంలో కొద్ది రోజులలో పూర్తి చేస్తానని ఈ సందర్భంగా గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

**భూములు కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం ఇప్పిస్తా :** ప్రభుత్వం చేపట్టిన సీతారామ ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన టువంటి రైతులకు త్వరలో ఆర్థికశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావుచే నష్ట పరిహారం అందిస్తామని, రైతులు అధైర్య పడాల్సిన పనిలేదని బుగ్గపాడు రైతులకు హామీ ఇచ్చారు.

మారుమూల గ్రామమైన చంద్రాయపాలెం నుంచి రేగళ్లపాడు ప్రధాన రహదారి వరకు బీటీ రోడ్డు ఏర్పాటు చేయిస్తానని అదే విధంగా చంద్రాయ పాలెం గిరిజనులు వన సంరక్షణ సమితి (విఎస్ఎస్) కింద వారికి భూముల సౌకర్యం కల్పిస్తానని అదే విధంగా గ్రామంలో 30 మంది డబుల్ బెడ్ ఇళ్ల అడిగారని, వీరికి త్వరలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లమంజూరు చేయిస్తానని ఈ సందర్భంగా చంద్రాయపాలెం గిరిజనులకు హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డా హైమావతి శంకర్‌రావు, ఆత్మ చైర్మన్ ఎస్. హరికృష్ణారెడ్డి, మండల సర్పంచ్‌ల స ంఘం అధ్యక్షులు మందపాటి శ్రీనివాస్‌రెడ్డి, తహశీల్దార్ శ్రీనివాసరావు, సిఐ కరుణాకర్, ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు తుమ్మూరు కృష్ణారెడ్డి, సొసైటీ అధ్యక్షులు మందపాటి వెంకటరెడ్డి, చిలుకుర్తి కృష్ణమూర్తి, తుమ్మూరు శ్రీరామ్ ప్రసాద్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు కళావతి, పాకాలపాటి శ్రీనివాసరావు, బి. రంగారెడ్డి, కంచర్ల రమాదేవి నాగేశ్వరరావు, కారం జయేందర్‌రావు, పూసి చిలకమ్మ, బీఆర్ఎస్ నాయకులు శ్రీధర్‌రెడ్డి, బి. శివ, వనమా వాసు, మోదుగు పుల్లారావు తదితరులు ఎమ్మెల్యే సండ్రకు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.




## ఆటోమేటిక్ స్టార్టర్‌లను అధికారులు తొలగించవద్దు



*నేలకొండపల్లి, ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త):* రైతుల పొలాలలోని కరెంటు మోటార్‌లకు ఏర్పాటు చేసిన ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగించవద్దని మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి డిమాండ్ చేసారు. మంగళవారం విద్యుత్ కార్యాలయం నందు ఏఇ కే.రామారావుకు సిపిఎం ప్రతినిధి బృందం వినతిపత్రం అందచేసారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ అందిస్తామని గొప్పగా వాగ్దానం చేసి అమలు చేయడంలో విఫలమైందని రామిరెడ్డి విమర్శించారు. కరెంట్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని అగమ్యగోచర పరిస్థితిలో రైతులున్నారని చెప్పారు. ఇటువంటి పరిస్థితులలో విద్యుత్ అధికారులు విద్యుత్ ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగించడం ఏమిటని ప్రశ్నించారు. రైతుల పొలాలలోని విద్యుత్ ఆటోమేటిక్ స్టార్టర్‌లను తొలగించడాన్ని వెంటనే నిలిపివేయాలని , లేనియెడల పెద్ద ఎత్తున రైతులు, ప్రజలతో ఆందోళనలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, ఏటుకూరి రామారావు పాల్గొన్నారు.

## విధుల్లో చేరిన ఎంపీడీవో

*కామేపల్లి, ఫిబ్రవరి 21, (ప్రభాతవార్త) :* కామేపల్లి మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ సిలార్ సాహెబ్ మంగళవారం తిరిగి విధుల్లో చేరారు. సిలార్ సాహెబ్ కొన్ని నెలల పాటు మక్కా యాత్రకు సెలవుపై వెళ్లారు. యాత్ర ముగించుకొని విచ్చేసి తిరిగి బాధ్యతలను ఇన్‌చార్జ్ ఎంపీడీవో పీవీఎస్ఎన్ గుప్తా నుంచి స్వీకరించారు. యాత్ర ముగించుకొని బాధ్యతలను తిరిగి స్వీకరించిన సిలార్ సాహెబ్‌కు మండల పరిషత్ అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, మండల వాసులు శుభాకాంక్షలు తెలిపారు.

## కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు



*ముదిగొండ, ఫిబ్రవరి 21, (ప్రభాతవార్త) :* మండలంలోని గంధసిరి గ్రామంలో సుమారుగా 25కుటుంబాలు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరినట్లుగా ప్రచార కమిటీ చైర్మన్ రవీందర్‌రెడ్డి మంగళవారం తెలిపారు. కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన కుటుంబాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## గన్నవరం ఘటనపై దేశం నాయకుల ఖండన

*దమ్ము పేట, ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త):* ఏపిలోని గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై వైసిపి గూండాలు చేసిన దాడిని దమ్ముపేట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి పార్టీ కార్యాలయంపై దౌర్జన్యం చేయడం, వాహనాలు తగల పెట్టడం మంచి పద్ధతి కాదని అన్నారు. రాజకీయ విమర్శలను రాజకీయంగా ఎదుర్కోవాలి తప్ప ఈ విధంగా పార్టీ ఆఫీస్‌లపై దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డిపాటి సత్యం, ఎండి వలీపాషా, నందమూరి నాగు, ఎర్రప్ప, రాయల సూరిబాబు, సుబ్బారావు, కృష్ణమూర్తి, వీరాస్వామి, నాయుడు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# మన ఖమ్మం.. ఆహ్లాదం పంచే



# ఉద్యానవనం




**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :** సరిగ్గా మూడేళ్ళ క్రితం వరకు అది ఓ మురికికూపం.. నిత్యం దుర్వాసనతో... పక్క నుంచి వెళ్ళాలంటేనే ముక్కు మూసుకుని నడవాల్సిన దుస్థితి. ఆ పరిస్థితి నుంచి నేడు కాస్త సమయం దొరికితే చాలు అక్కడికే వెళ్ళి ఎంజాయ్ చేద్దామన్న స్థితికి చేరింది.అదే గోళ్లపాడు ఛానల్. రోజురోజుకూ పెరుగుతున్న జనాభాతో పట్టణం నుంచి నగరం రూపుదాల్చిన ఖమ్మంలో నిత్య నరకంగా ఉన్న గోళ్ళపాడు ఛానెల్‌ను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలన్న తలంపు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ చొరవ వల్ల ఇది సాధ్యమైంది.

## గోళ్ళపాడు ఛానల్ ఆధునీకరణ పనుల సారాంశం

ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ మేరకు సుమారు రూ. 70కోట్ల నిధులతో 22డివిజన్ల నుంచి వచ్చే మురికినీటిని పూర్తిగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీగా మారుస్తూ, డ్రైనేజి నీటిని ఎస్టీపీ ద్వారా ప్రాసెస్ చేసి మున్నేరుకు మళ్లించడం లక్ష్యంగా ఈ ప్రాజెక్టుకు రూపకల్పన జరిగింది. నగరంలోని 12డివిజన్లకు పైగా ప్రజలు నిత్యం మురికినీటి సమస్యతో ఇబ్బంది పడుతుండడం, తద్వారా దోమల బెడద, వెరసి ప్రజారోగ్యం, పారిశుద్ధ్య నిర్వహణ మున్సిపల్ యంత్రాంగానికి సవాలుగా మారింది. దీనికితోడు విలువైన ప్రభుత్వ భూమి ఆక్రమణలను తొలగించడం సైతం అధికార యంత్రాంగానికి అలవికాని పనిగా మారింది. ఈ దుస్థితిని ఏలాగైనా తొలగించాలన్న లక్ష్యంతో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, కలెక్టర్ విపి గౌతమ్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి చొరవతో ఈ ప్రాజెక్టు డిజైన్ల రూపకల్పన మొదలు, క్షేత్రస్థాయిలో అమలు దాకా నిత్యం పర్యవేక్షిస్తూ, అవసరమైన సలహాలు, సూచనలు చేస్తూ ఈ ప్రాజెక్టు విజయవంతం చేయడంలో ప్రముఖ పాత్ర పోషించారు. ఖమ్మం పరిసర ప్రాంతాల్లోని గ్రామాల రైతుల పొలాలకు సాగునీరు అందించే లక్ష్యంతో అప్పట్లో దీంతో పెరిగిన నగరీకరణ వల్ల డ్రైనేజీగా మారింది. నగరంలోని సుమారు 28వ డివిజన్లకు పైగా ఏరియాలోని మురికి నీరు ఈ ఛానల్ ద్వారా ఎంబీ గార్డెన్స్, సారధినగర్, జూబ్లీపుర, కాల్వోడ్డు, ఆంజనేయస్వామి టెంపుల్, మోతినగర్, వెంకటలక్ష్మీ థియేటర్, వాసవి కళ్యాణమండపం, బురదరాఘవాపురం, గాంధీచౌక్, గాంధీనగర్, సుందరయ్యనగర్, ప్రకాష్‌నగర్, త్రీటౌన్ పోలీస్ స్టేషన్ ప్రాంతం, కుమ్మరిబజార్, మంచికంటినగర్, దాల్మిలిరియా, కోల్డ్ స్టోరేజీ ఏరియా, శ్రీనివాసనగర్ మీదుగా మున్నేరుకు దారితీసి ఈ డ్రైనేజి ఫ్లోను, ఎస్టీపీలో ప్రాసెస్ అనంతరం మున్నేరుకు మళ్ళించడం ఈ ప్రాజెక్టు లక్ష్యం. ఖమ్మం నగర ప్రజలను గోళ్ళపాడు ఛానెల్ మురికికూపం నుంచి రక్షించడం, విలువైన భూముల ఆక్రమణలను తొలగించడం, తద్వారా ప్రజారోగ్యాన్ని కాపాడడం, డ్రైనేజీ వాటర్ ట్రీట్‌మెంట్ ద్వారా పర్యావరణ హితంగా మార్చి నదీకాలుష్య నివారణకు తోడ్పడడం ఈ ప్రాజెక్టు లక్ష్యాలు అభివృద్ధి అనంతరం ఈ ఛానెల్ ప్రాంతాన్ని ప్రజల నిత్య జీవితానికి అనువుగా మార్చడంతో పాటుగా విశాలమైన పార్కింగ్ ప్రదేశం, అందమైన కళతో కూడిన గేట్లు, ప్లాంటేషన్ల ఏర్పాటు, పార్కులు, పిల్లల ఆటస్థలాలు, ఓపెన్ జిమ్‌లు, స్కేటింగ్ రింగులు, వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, బాస్కెట్‌బాల్, షటిల్, మెగా చెస్ బోర్డు, పంచతత్వ మెడిసినల్ ప్లాంటేషన్ సహా ఇంకా మహిళలు, వృద్ధులు కూర్చోడానికి బెంచ్లు ఏర్పాటు చేశారు. ప్రకాష్‌నగర్,





ప్రొఫెసర్ జయశంకర్ పార్కు, పుచ్చలపల్లి సుందరయ్య పార్కు, మంచికంటి రామకిషన్‌రావు పార్కు, దాల్మిల్ పార్కు, వనజీవి రామయ్య పార్కు, కొండా లక్ష్మణ్ బాపూజీ పార్కు, మోతీనగర్ పార్కు, కాల్వోడ్డు వెండిరగ్‌జోన్, జూబ్లీక్లబ్ వద్ద రజబ్ అలీ పార్కు, ఎప్సిఐ గోడౌన్ పార్కు, ఇలా మొత్తం 11ఉద్యానవనాలను ఏర్పాటుకు తలపెట్టి, ఇప్పటికి ఏడు పూర్తికాగా మరో నాలుగు శరవేగంగా సాగుతున్నాయి.




అయితే భవిష్యత్తులో సైతం ఏలాంటి ఆక్రమణలకు తావివ్వని విధంగా చెయిన్‌లింక్ మెష్ పెన్సింగ్ ఏర్పాటు చేశారు. గోళ్ళపాడు ఛానెల్ అభివృద్ధి క్రమంలో ఇక్కడ ఏళ్ళుగా నివాసాలు ఏర్పాటు చేసుకున్న 812 నివాసాలను తొలగించి వారికి వైఎస్ఆర్ నగర్లఓ సకల సౌకర్యాలతో పునరావాసాన్ని ఏర్పాటు చేయడం పూర్తి అయింది. ఇప్పటిదాకా 10.60కిజమీ మేర అభివృద్ధి పరచిన గోళ్ళపాడు ఛానెల్ ద్వారా 32ఎకరాలను స్వాధీనం చేసుకుని పార్కులు ఏర్పాటు చేయడం పూర్తి చేశారు. ఈ ప్రాంతంలో మియావకీ ఫారెస్ట్‌తో పాటు ఇంకా ప్లాంటేషన్ ఏర్పాటు సైతం పూర్తయింది. దీనిలో 6.5కి.మీ మేర వరద నివారణ కోసం వర్షపు నీటి ప్రవాహానికి డ్రైన్లు నిర్మించి మున్నేరుకు మళ్ళించారు. నిత్యం 2కోట్ల లీటర్ల మురికి నీటని శుద్ధి చేసే సామర్థ్యంతో ఏర్పాటు చేసిన మురుగునీటి వుద్ధకేంద్రం నిర్మాణంలో ఉంది. గోళ్ళపాడు ఛానెల్ అభివృద్ధికి డిజైన్ల రూపకల్పన నుంచి అమలు దాకా సరైన సమయంలో విజయవంతంగా పూర్తి చేసిన మున్సిపల్ ఎస్ఈ వి రంజిత్, సహా మున్సిపల్ ఇంజనీరింగ్ బృందాన్ని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, కలెక్టర్ విపి గౌతమ్, మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురబిలు అభినందించారు.

# బాధితులతో మర్యాదగా వ్యవహరించాలి

**-సంఘవిద్రోహ శక్తుల పట్ల కఠినంగా ఉండాలి**

**-రౌడీ షీటర్ల కదలికలపై నిఘా పెట్టాలి**

**-జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్.జి**



**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 21ః**

పోలీసు స్టేషన్‌కు సమస్యలతో వచ్చే బాధితులతో మర్యాదగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్.జి అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఏరియా ఇల్లందు క్లబ్ నందు జిల్లా పోలీసు అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివిధ రకాల సమస్యలతో పోలీసు స్టేషన్‌కు వచ్చే బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారికి న్యాయం చేకూరే విధంగా వారికి భరోసా కల్పించాలన్నారు. బాధితుల సమస్యలు తెలుసుకుని వెంటనే స్పందించి విచారణ చేపట్టి సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలోని సమస్యాత్మక వ్యక్తులు , రౌడీ షీటర్ల కదలికలను నిత్యం గమనిస్తూ వారిపై ప్రత్యేకంగా నిఘా ఉంచాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే సంఘవిద్రోహ శక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండేలా బ్లూ కోల్ట్స్, పెట్రోలింగ్ వాహనాలు అన్ని ప్రాంతాల్లో తిరిగే చూడాలన్నారు. నేర చేధన, నేరాలు అదుపు చేయడంలో భాగంగా ప్రతి ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న కేసులు సత్వర పరిష్కారానికి న్యాయ అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. మహిళలు, విద్యార్థినులకు షీ టీమ్స్ ఆవశ్యత వివరిస్తూ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. గంజాయి, మట్కా, బెట్టింగ్ లాంటి అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చట్ట పరంగా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు తమ విధులు బాధ్యతగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లాలోని ఏఎస్పీలు, డిఎస్పీలు, సీఐలు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

# మంచి నీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలి

**-మణుగూరు మున్సిపాలిటీ ఇంటేక్‌వెల్‌ను పరిశీలించిన ప్రభుత్వ విప్ రేగా**

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 21ః**

మణుగూరు మున్సిపాలిటీ ప్రజలకు మంచి నీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని చిన్నరాయిగూడెం గ్రామం గోదావరి వద్ద ఇంటేక్‌వెల్‌ను పరిశీలించారు. తొలుత గోదావరి నదిలో ఇంటేక్‌వెల్ వద్ద తగ్గిన నీటి మట్టాన్ని పరిశీలించి కాలువ ద్వారా ఇంటేక్‌వెల్ వరకు నీటిని తీసుకురావాలని, పక్కనే ఉన్న రూరల్ వాటర్ స్కీమ్ ఇంటేక్‌వెల్‌కు కరెంటు కనెక్షన్ ఇచ్చి పంపుల ద్వారా నీటిని సరఫరా చేయాలని మున్సిపాలిటీ అధికారులకు సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవిలో మంచి నీటి సమస్య రాకుండా ముందస్తుగానే చర్యలు తీసుకోవాలన్నారు. అందుకు అవసరమైన నిధులు సమకూర్చుతానని, ఎట్టి పరిస్థితిలో ప్రజలు త్రాగు నీటికి ఇబ్బందులు గురి కావదన్నారు. అన్ని వార్డుల్లో పర్యటించి మంచి నీటి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, మున్సిపల్ కమిషనర్ మురళీ కృష్ణ, డీఈ బ్రహ్మదేవ్, సత్యనారాయణ, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, బీఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, కాంట్రాక్టర్ పీవీ చారి, ఆర్.వెంకటరెడ్డి, ముద్దంగుల కృష్ణ, సృజన్, విక్రమ్, రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.